17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం | 02 ఫిబ్రవరి 2024 | పేజీలు 13




1 మునిసిపల్ కార్యాలయం

- ప్రభుత్వాలే మారుతున్నా ఆ కుర్చీలు వదలరట?
- ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు బేఖాతార్
- ఐదేళ్లుగా ఓ శాఖ జిల్లా అధికారిగా ఆ సింహ...
- చోద్యం చూస్తున్న జిల్లా యంత్రాంగం

ప్రభుత్వాలే మారుతున్నాయి.. ఆ శాఖల్లో ఉన్నతంగానే పనిచేసే ఆ ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం ఆ కుర్చీలు వదలరట.. ఏళ్ల తరబడి ఒకే చోట పాతుకుపోయి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను భేఖాతరు చేస్తున్న, పలువురు పాలకుల వద్ద పైరవీలతో సాఫీగా అవినీతి చేస్తున్న, నియంత్రించాల్సిన జిల్లా యంత్రాంగం చోద్యం చూస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం ప్రతిపక్ష పార్టీల ముఖ్య నేతలు సైతం ఆ దిశగా ఆలోచన చేయకపోవడంపై ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలువురు ఓటర్లు అయోమయంలో పడ్డారని తెలుస్తుంది.

## అనంతలో ఉద్యోగుల
# బడి 'లీలలు'!!

- ఉపాధి కల్పనలో పాతికేళ్లుగా ఒకే అధికారిణి
- అనంత నగరపాలికలోను కదలని మరికొందరు
- పైరవీలతో పాతుకు పోతున్న ప్రబుద్ధులు
- నిద్రమత్తులో ప్రతిపక్ష పార్టీల జిల్లా ముఖ్య నేతలు
- అయోమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఓటర్లు

02 పేజీలో


2 డీఆర్‌డీఏ కార్యాలయం



3 ప్రజారోగ్యశాఖ ఎస్ఈ కార్యాలయం

**అనంతపురం, మేజర్ న్యూస్ :**
ఆ శాఖ.. ఈ శాఖ కాదు.. అన్ని శాఖల్లో ఇదే తంతు... ఉదాహరణకు మచ్చుకు ఒకటి తీసుకుంటే డిఆర్‌డిఏ. ఇంచార్జ్ పిడిగా నరసింహారెడ్డి ఐదేళ్లకు పైబడి ఒకే శాఖలో పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఈయన సాధారణ ఎంపీడీవో, ఇటీవల ఈయనకు డిఎల్‌డివోగా

## ధర్మవరంలో
# ఉద్రిక్తత..

గోనుగుంట్ల వర్సెస్ పోలీసులు

ధర్మవరంలోని ప్రధాన రహదారుల మధ్యలో ఉన్న గుంతలను పూడ్చేవిషయంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గుంతలమయంగా మారిన రోడ్లపై ప్రయాణం చేయాలంటే వాహనచోదకులు, పాదచారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ప్రభుత్వానికి, అధికారులకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ రెండు మార్లు విన్నవించారు.

- ఎమ్మెల్యే రోడ్లు వేయరు.. ఉచితంగా వేస్తామంటే అడ్డుకుంటారా?
- గుడ్ మార్నింగ్ పేరుతో దోచుకోవడం తప్ప.. ఏనాడైనా ప్రజా సమస్యలు పరిష్కరించారా?
- ఎమ్మెల్యే ఒత్తిళ్లకు తలొగ్గి అరెస్టు చేస్తారా?
- ఎమ్మెల్యే కేతిరెడ్డి తీరుపై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల

04 పేజీలో

**ధర్మవరం మేజర్ న్యూస్:**
అయిన అటు అదికారులలో కాని ఇటు స్థానిక ఎమ్మెల్యే కానీ ప్రజా సమస్యలు చెవికెక్కకపోవడంతో మరోసారి జిల్లా అధికారులను కలిసి అల్టిమేటం జారీ చేశారు. వారంలోగా రోడ్లు వేస్తామని చెప్పిన అదికారులు మాట తప్పడంతో చివరికి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తనసొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేపడుతామని గురువారం తగిన



## ఇంటర్మీడియట్ పరీక్షలకు
# సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేయాలని, పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌత మి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అనంత పురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి - 2024పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ మార్చి - 2024 పరీక్షలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చాలన్నారు. ఈనెల 2వ తేదీన శుక్రవారం ఎథిక్స్ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు నిర్వహించాలన్నారు. అలాగే ఈనెల 3వ తేదీన ఎన్విరాన్మెంటల్ స్టడీ ఎగ్జామినేషన్ ని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (ఒకేషనల్) నిర్వహించాలని, ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు (జనరల్) ప్రాక్టికల్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ ను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు, మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాలన్నారు. థియరీ ఎగ్జామినేషన్ ను మార్చి 1వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్ లను 70 కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. ఒకేషనల్ పరీక్షలను జిల్లాలోని 20 జూని యర్ కళాశాలలో నిర్వహించాలని, థియరీ పరీక్షలను జిల్లాలోని 58 కేంద్రాల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

మిగతా 02

## ఇంటర్ పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి...



**నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ.**
**డిఆర్ఓ. కొండయ్య**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:**
శ్రీ సత్య సాయి జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి, అనంతపురం అర్ఐఓ, కన్వీనర్ సురేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీకాంతరెడ్డి, చెన్నకేశవ ప్రసాద్, మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మూడు దశల్లో జరగనున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్ష కేంద్రాలలో కనీస వసతులపై దృష్టిని సారించాలన్నారు.

మిగతా 03

## రోజుకొకటి బయట పడుతున్న కేతిరెడ్డి అవినీతి

05



టీడీపీ వచ్చాక ఇబ్బందులు పడతారు... పరిటాల శ్రీరామ్ హెచ్చరిక



## అలయ గోపురం నిర్మాణానికి విరాళం

గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో వేలసిన శ్రీ చేన్నకేశవ స్వామి అలయ గోపురం నిర్మాణానికి వైసీపీ జిల్లా నాయకులు మదుసూధన్ రెడ్డి గురువారం రూ.10000ల విరాళం అందజేశారు. గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు వై .వెంకటరామిరెడ్డి అదేశాల మేరకు మునిసిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్ సుచరిత వైసీపీ జిల్లా నాయకులు మదుసూధన్ రెడ్డి నివాసంలో అలయ గోపురం నిర్మాణానికి చేరోపల్లి సర్పంచ్ అప్ప వేంకటేశ్‌కు రూ.10000లు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు సి.వి రంగారెడ్డి, బోయగడ్డ రాముడు, చెర్లోపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రజాదరణమే టిడిపి గెలుపునకు సాక్ష్యం - జెసి ప్రభాకర్ రెడ్డి



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుడిపాడు గ్రామం నుంచి గురువారం బస్సు యాత్ర తాడిపత్రి టిడిపి జెసి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. భారీగా కార్యకర్తలు తరలి రావడంతో నాయకుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని అందుకు సాక్ష్యం ఈ ప్రజాదరణని ఆయన తెలిపారు. మొదటి రోజు గుడిపాడు కుందనకోట చింతలాయిపల్లి కమలపాడు తదితర గ్రామాల్లో కార్యక్రమం ముగించారు. ఇందులో కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు, రుద్రమ నాయుడు, చవ్వా గోపాల్ రెడ్డి, తాంద్ర, విక్రమ నాయుడు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు, రాష్ట్ర వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖరు, జిల్లా అధ్యక్షుడు మధురాజు, బాలు, పెయింటర్ విజయ్, నీలకంత, సేకర నాయుడుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే గ్రామఅభివృద్ధి సాధ్యం

### వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో వైవి.మల్లారెడ్డి పిలుప



కుందుర్పి, మేజర్ న్యూస్ : గ్రామ ప్రజల ఐక్యతతోనే ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్డిటి ఏఫ్ ఎకాలజికల్ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో నాబార్డ్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను నాబార్డు ప్రతినిధి అనురాధతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ హసీనాబీ అతావుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఐక్యతతోనే ఆగ్రామ పంచాయితీలు అభివృద్ధి సాధ్యమవుతుందని అపిలేపల్లి పంచాయతీలో గ్రామ ప్రజలందరూ ఐక్యతతో కలిసికట్టుగా పని చేసుకోవడం వల్ల ఏఎఫ్ ఎకాలేజీ నుండి 60లక్షల రూపాయలు విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలందరూ వాటర్ షెడ్ ద్వారా నిర్మించుకున్న గదిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. నాబార్డ్ ప్రతినిధి అనురాధ మాట్లాడుతూ ఐక్యత అభివృద్ధిలో ప్రజలందరూ కలిసి కట్టుగా రావడం చాలా సంతోషం, వీరిని మిగతావారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కెంచమ్మ, ఏప్ఏకలాజి సంస్థ సిఓఓ మురళీకృష్ణ, భాస్కర్ బాబు, రిజ్వాన, ఖలీల్, వీరభద్ర రెడ్డి, శంకర్ నాయక్, నాగరాజు మండల టీంలీడర్ అరుణ్ కుమార్, వాటర్ షేడ్ చెర్మెన్ తిప్పే స్వామి, కమిటీ సభ్యులు మండల సిబ్బంది గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగింది.

## బడి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

### విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి సూచించారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఎంపీపీ పుష్పావతి స్థానిక సర్పంచ్ సుశీల ఉమాశంకర్‌తో కలిసి సందర్శించారు. పాఠశాలలో బడి పిల్లలకు అందించే జగనన్న గోరుముద్దు ను తనిఖీ చేశారు. వంట గదిని తనిఖీ చేసి, భోజనం నాణ్యతను పరిశీలించారు. నిర్వాహకులతో మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ పక్కాగా అమలు చేయాలని, తేడాలు వస్తే సహించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. గురు ముద్దు నిర్వహణలో, నిర్వహణ సిబ్బంది, ఉపాధ్యాయులు నిబద్ధత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉమాశంకర్, ప్రసాద్, భోజన నిర్వహణ సిబ్బంది సుంకన్న, నూర తదితరులు పాల్గొన్నారు.



## బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు (ఫైలేరియా)

శెట్టూరు, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశానుసారం( ఫైలేరియా ) వ్యాధి నిరోధ కార్యక్రమంలో భాగంగా సెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యాటకల్లు గ్రామంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య మెడికల్ ఆఫీసర్ వేణు కార్తికేయ పర్యవేక్షణలో రాత్రిపూట రక్త నమూ నాలు సేకరించడం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మండల వ్యాప్తంగా 5 బృందాలుగా ఏర్పడి రక్త నమూనాలు సేకరించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ(ఫైలేరియా ) వ్యాధి లక్షణములు ఇలా ఉంటాయని బోధ వ్యాధి ప్రారంభ దశలో బయటకు కనిపించని అంతర్గత లక్షణములతో మొదలై ప్రాథమిక దశను దాటి తీవ్రమై ముదిరిన దశకు చేరుతుందని దశలవారీగా వ్యాధి తీవ్రతరం కావడానికి సుమారు 10 సంవత్సరములు పడుతుందని బోదవ్యాధి గ్రస్తులు కొద్దిపాటి జ్వరానికి తరచూ లోనవుతారని బోధ వ్యాధి లక్షణములు చంకల్లో గజ్జల్లో బిళ్ళ కట్టడం కాళ్ళు చేతులపై ఎర్రని చారలు కనబడతాయని కొంతకాలం తర్వాత కాళ్లు చేతులు నరములకు సంబంధించిన వాపులు కూడా బోధ వ్యాధి లక్షణాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శోభాలత, పిహెచ్ఎన్ సరోజమ్మ, సూపర్వైజర్లు లీలావతి, ల్యాబ్ టెక్నీషియన్ మంజు ఎంఎల్‌హెచ్‌పిలు నమ్రత, మౌనిక, శిరీష, ఎఎన్ఎంలు చంద్రప్రభ, ఉమా, రోజ, చిట్టెమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## అనంతలో ఉద్యోగుల బది"లీలలు" !!

మొదటి పేజీ తరువాయి

పదోన్నతి వచ్చిన ఆ శాఖలోని ఉన్న తంగా ఆ కుర్చీ నీ మాత్రం వదలడం లేదట. గతంలోని ఎలక్షన్ ఆఫీసర్ గా ఇదే ప్రాంతంలో పని చేశారని సమాచారం. అలాంటి వ్యక్తి మళ్ళీ ఎలక్షన్లు వస్తున్న ఇక్కడే ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి ఒకే చోట పాతికేళ్లుగా పాతుకుపోయి ఉందన్న సమాచారం. వీరే కాదు నగరపాలక సంస్థలో తనను మరోచోటికి బదిలీ చేయండి మహాప్రభు అని ఉన్నతాధికారులను మొరపెట్టుకుంటున్న సంఘం శ్రీనివాస్ అనే ఉద్యోగి కరోనా ముందు నుండే ఇక్కడ కార్యాలయ కార్యదర్శిగా, ఇంచార్జ్ ఆరోగ్య అధికారిగా, శానిటేషన్ ఇంచార్జిగా ఇలా ఎన్నో కీలక బాధ్యతలను అప్పగించి మరింత పని భారం పంపారని తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఇరుముట్టి ఇరుముట్టి ఇక్కడిక్కడే విధులు అన్నట్లుగా పలు ఇంజనీరింగ్ విభాగాల్లోనూ ఉన్నతంగానే పలువురు అధికారులు జిల్లాను వదలకుండా ఉన్నారు.

### ఉదాహరణకు.. పబ్లిక్ హెల్త్‌లోని ఓ ఉన్నత అధికారి..

అదే అదే మన పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ఈ ) శ్రీనాథ్ రెడ్డి. ఇతన్నే ఆధారంగా చేసుకుని ఇతని పాలిట నమ్మకస్తులైన మరికొందరు ఇంజనీరింగ్ అధికారులు పక్కన పక్కనే ఇటు అటుగా సీట్లు మార్చుకుంటూ విధులు వెలగబెడుతున్నారు. ఈయనపై ఏకంగా ఓ లాయర్ ఒకే చోట కొన్ని ఏళ్లుగా పాతుకు పోయాడని హైకోర్టుకు ఫిర్యాదు కూడా చేశాడని కొన్ని పత్రికల్లో ప్రచురితమైనట్లు సమాచారం. ఆ పబ్లిక్ హెల్త్ ఎస్ఈకి నమ్మకస్తుడిగా గుర్తింపు ఉన్న వారిలో ఒక్కడిగా నగరపాలకలోని డిఈ రాంప్రసాద్ నిలుస్తారని ఆ కార్యాలయ వర్గాల సమాచారం. ఈ అధికారి నగరపాలక సంస్థలో కొన్ని ఏళ్లుగా అత్యంత అవినీతి ఆరోపణలతో పనిచేసి.. 2022 జూన్ లో జరిగిన సాదరణ బదిలీల్లో బదిలీ కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నేటికీ ఇక్కడే జీతం తీసుకుంటున్నాడు. ఇక్కడ మరో కొసమెరుపు ఏమిటంటే ఆయన నెలన్నర కిందట ఇక్కడ నుండి వర్కింగ్ అరేంజ్మెంట్ అంటూ సాకు చూపి ధర్మవరంకు తాత్కాలిక బదిలీ చేయించుకున్నట్లు చూపించి అక్కడ విధుల్లోకి చేరింది మాత్రం మూడు రోజుల కిందట అని తెలిసింది. అయితే మన నగరపాలక అధికారులు అక్కడ ఆయన పని చేస్తున్నాడా లేదా అన్న కనీస అవగాహన లేకుండా ( డ్యూటీ సర్టిఫికెట్ సమర్పించకుండానే ) అత్యంత అవినీతి ఆరోపణలు ఉన్న ఆయనకు ఇక్కడ కంటిన్యూగా జీతం ఇవ్వడం విశేషం. అంతే కాదు సుమీ ఈ అధికారులందరిపై కూడా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా లెక్కకు మించిన అక్రమ ఆస్తులు కూడబెట్టారనే అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా ఆ ఉద్యోగుల అవినీతి ఆస్తులను బయట పెట్టేందుకు మేజర్ న్యూస్ ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాం.

## గంగన్న మృతికి సంతాపం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి అభిమాని గొల్ల గంగన్న తెల్లవారుజామున ఆకస్మితిగా మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఖాసా చంద్రమోహన్, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి గుడిపాడు గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 24,446 మంది పరీక్షలకు హాజరవుతారని, అందులో జనరల్ విద్యార్థులు 22,378 మంది, ఒకేషనల్ 2,068 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు 17,110 మంది పరీక్షలకు హాజరవుతారని, అందులో జనరల్ విద్యార్థులు 15,992 మంది, ఒకేషనల్ 1,118 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. మొత్తం మొదటి, రెండవ సంవత్సరం కలిపి 41,556 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని, ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులో రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షలు జరిగే రోజు 100 మీటర్లలోపు ఉండే జిరాక్స్ సెంటర్లను బంద్ చేయించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఒక నర్సును ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ఎవరు సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులు నమ్మకుండా పూర్తి వివరాలు తెలియజేయాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్ మరియు డివిఈవో ఎం.వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల కోసం అనంతపురం ప్రాంతీయ పర్యవేక్షణ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ (నెంబర్ 08554-274256) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రతి ఒక్క విద్యార్థికి తప్పనిసరిగా హాల్ టికెట్లు మంజూరు చేయాలని, ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రత్యేక రుసుము వసూలు చేయరాదన్నారు. అలా ప్రత్యేక రుసుము వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో డిఈఓ నాగరాజు, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్లు డి.శంకరయ్య, ఎన్ఎండి షఫీ, డి. జగన్నాథ్, పోస్టల్ శాఖ పిఆర్ఐ పి. ప్రమోద్ కుమార్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డిఈఈ నాగేంద్ర, ఏపీఎస్ఆర్టీసీ డిఎం నాగభూపాల్, మెడికల్ అండ్ హెల్త్ డిఎన్ఓ సుజాత, లేబర్ డిసిఓ లక్ష్మీ నరసయ్య, ఎస్డిపిఓ ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలకు చేర్చాలి - లింగమయ్య



యాడికి, మేజర్ న్యూస్ : రజకులను ఎస్సీ జాబితాలకు చేర్చాలని వారి సమస్యల పరిష్కారం ఉంచాలని రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లింగమయ్య మాట్లాడుతూ రజకులను కేవలం ఓటు బ్యాంకు కోసమే వినియోగించు కుంటున్నారని వారిపై దాడులు సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా లక్ష్మం పల్లి పుప్పాల తోట్రాలపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు దోబీగాట్లకు స్థలం కేటాయించకపోవడం దౌర్భాగ్యం అన్నారు. చందన గ్రామాల్లో ధోబి గాట్లకు ఏర్పాటు చేసిన స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. 50సంవత్సరాలు పైబడిన రజకులకు ఐదువేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, హరికృష్ణ, బండలకేశవ రాముడు, తెల్లాకుల కేశవ, వెంకటేశు , చలపతి, వాసు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## వీర గుణాచారి మడివాల మాచి దేవుని జయంతి ఉత్సవాలు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని మల్లాపూర్ లేఔట్ లో శ్రీ శ్రీ వీర గణాచారి మడివాల మాచిదేవుని జయంతి ఉత్సవములు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రజకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్ఆర్ఏఎస్ అధ్యక్షుడు వీరేష్ మాట్లాడుతూ నిరక్షరాస్యత అనైక్యత వల్ల మన రజకులు వెనుకబడి పోతున్నామని గ్రామ మండల పట్టణ స్థాయిలో రజకులంతా సమన్వయపరచుకొని ఏకమై మన హక్కుల కోసం పోరాడాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ ఏ ఎస్ నాయకులు వీరేష్, ఏ కే తిప్పేస్వామి, మిచ్చిరి శివశంకర్ ,మార్కెట్ వన్నూరు స్వామ ,చిన్న బీమా రమేష్ చీటీ నాగరాజ్ ,గోవింద్ వాడ తిప్పేస్వామి, నాగేష్ పుచ్చా రమేష్ పంపా, చిప్పగిరి తిప్పేస్వామి, సిద్దేశ్ పాల్గొన్నారు.

## సమయానుగుణంగా బస్సులు నడపాలి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** విద్యార్థులకు బడి బస్సు ఏర్పాటు చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితి రాయదుర్గం నియోజకవర్గం లో ఏర్పడిందనీ, గతంలో 8 బస్సులు ఉండేవి ఇప్పుడు ఐదు బస్సులకే కుదించడంతో పల్లె విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు విద్యార్థుల కు సమయానికి అనుగుణంగా బస్సు రాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఒక బస్సు ఏడూ ఊర్లోకి గాను ఒకే బస్సు ఏర్పాటు చేస్తున్నారు దాదాపుగా 150 మంది నుంచి 200 మంది వరకు విద్యార్థులు ఒకే బస్సులో ప్రయాణించే పరిస్థితి రాయదుర్గం నియోజకవర్గంలో నెలకొంది కావున విద్యార్థుల కనుగుణంగా బడి బస్సు ఏర్పాటు చేసి విద్యార్థుల సమయానికి బడి బస్సులునడపాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాయదుర్గం బస్టాండ్ ఎదురుగా రాస్తరోకో చేశారు . విద్యార్థులకు సమయానికి అనుగుణంగా బడి బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభి మాన్తేష్ ,యోగేంద్ర ,నవనీత్, నరేష్ఎస్ ఎఫ్ ఐనాయకులు జోసెఫ్ ,నవనీత్ మోహన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణలో నియోజకవర్గ ఇంచార్జ్ బీసీవై పార్టీ డాకరాజు ఆధ్వర్యంలో బీసీవై పార్టీకి సంబంధించిన నూతన క్యాలెండర్లను పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడైన బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది. రాబోయే ఎలక్షన్లలో బీసీవై పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని అలాగే 25 ఎంపీ స్థానాల్లో అభ్యర్థులను పోటీలో నిలబెడుతుందని ఆయన అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీవై పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాల అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు రాజగోపాల్ యాదవ్, సతీషు హరి యాదవ్ పరమేష్ మరియు కార్యకర్తలు నియోజకవర్గ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం అధ్యక్షుడిగా రాముడు





**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల రజక సంఘం అధ్యక్షు డిగా రాము డు గురువారం రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు లింగమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా విశ్వనాథ్, సెక్రటరీగా వెంకటేశు నియమించారు. మాపై నమ్మకం ఉంచిన మాకు అధ్యక్షులు పదవి ఇచ్చినందుకు రజకుల సమస్యలపై పోరాటం చేస్తామని వారు తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** సాయంత్రం తమ స్వగృహం నందు డి.హిరేహాల్ మండల వైసిపి కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ చేపట్టెబోయో కార్యక్రమాలు గురించి,



ఏపి సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లి అందరం కలిసి విజయానికి కృషి చేద్దాం అని మెట్టు గోవింద రెడ్డి పార్టీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ వన్నురస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురిడి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ ధర్మ కర్త పద్మనాభ రెడ్డి, గ్రామ సర్పంచ్లు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, కల్యం నాగరాజు, పెద్దా అంజనేయ, వన్నురస్వామ, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, శివలింగ, తిప్పెస్వామి. మండల పార్టీ నాయకులు మైనార్టీ రహంతుల్ల, గొల్ల సురేష్, మురళి మోహన్ రెడ్డి, పాటిల్ సందీప్ గౌడ, విజయ గౌడ, కున్నురు మహేష్ బాబు, రామకృష్ణ రెడ్డి, సింగాడి మంజు, ఈశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, చిత్రయ్యా, అంజిరెడ్డి, బసవరాజు, హేమంత్, నాగరాజు, కృష్ణారెడ్డి, టిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పి మండల సర్వసభ్య సమావేశం

### డుమ్మా కొట్టిన పలువురు అధికారులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి నందు గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టడంతో పలువురు ప్రజా ప్రతినిధులు అసహన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు కమలా నాగరాజు అధ్యక్షతన జరిగిన సర్వసమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిమూడు నెలలుకోసారి సర్వే సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టడంతో సమావేశం చెప్పగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపీపీలు శ్రీ లక్ష్మీ అజయ్ బాబు, భీంరెడ్డి, ఎంపీడీవో ఏవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణదుర్గం నుండి కుందుర్పి మీదుగా నడుస్తున్న పలు ఆర్టీసీ సర్వీస్లను కొన్ని నెలలుగా రద్దుచేశారని, రద్దు చేసిన సర్వీసులు వెంటనే పునరుద్ధించాలని గత మండల సర్వసభ్య సమావేశంలో సమావేశం తీసుకుని ఆర్టీసీ సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాలేదు. ఆ విషయంపై చర్చించేందుకు రావాల్సిన ఆర్టీసీ అధికారులు సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టడమే కాకుండా గతంలో చెప్పిన సమస్యలకు కూడా పట్టించుకోకపోవడం బాధాకరం. ఏది ఏమైనా సమస్యల కోసం చర్చించే సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖలు అధికారులు వచ్చేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి, మండల ఇంజనీర్లు దీపిక, వరప్రసాద్, హౌసింగ్ ఏఈ మారుతిప్రసాద్, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...

మొదటి పేజీ తరువాయి

నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి వసతి, ఆయా పరీక్ష కేంద్రాల్లో ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, పరీక్ష జవాబు పత్రాల తరలింపు, పోస్టల్ శాఖ ద్వారా బండిల్స్ సిద్ధం చేయుట తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. నూతన జిల్లా ఏర్పడిన నేపథ్యంలో తొలిసారి కొత్తచెరువు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ స్పాట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం ఉదయం 10గం "ల నుండి 1 గంట వరకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నైతిక విలువల పై పరీక్ష ఉంటుందని, శనివారం ఉదయం 10 నుండి 1 గంట వరకు పర్యావరణ విద్య పరీక్ష ఉంటుందని తెలిపారు. మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు, జనరల్ విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుండి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, రెండు సెషన్స్ ఉంటాయని, ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా పరీక్షలు జరుగుతాయన్నారు. కేవలం పండుగ రోజుల్లో మాత్రమే పరీక్ష ఉండదని డిఆర్ఓ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రాలల్లో సెల్ ఫోన్లు అనుమతించ బడవని డిఆర్ఓ స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు తమ హాల్ టికెట్లను వెంట తీసుకొని అర్ధగంట మునుపే ఆయా పరీక్ష కేంద్రాలకు రావాల్సి ఉంటుందని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలో ప్రవేశం ఉండదని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు జనరల్ విద్యార్థులు దాదాపు 5000 మరియు ఒకేషనల్ విద్యార్థులు 2259 హాజరవుతున్నట్లు తెలియచేశారు.మార్చి 1వ తేదీ నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని థియరీ పబ్లిక్ పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 11,528 మంది, రెండవ సంవత్సర విద్యార్థులు 10,986 మంది హాజరవుతున్నట్లు డిఆర్ఓ తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షల కోసం 48 జూనియర్ కళాశాలలను,41 జూనియర్ కళాశాలను థియరీ పరీక్షల కోసం ,113 జూనియర్ కళాశాలను నైతిక విలువలు మరియు పర్యావరణ విద్య పరీక్షలు వ్రాసేందుకు కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో భాగంగా సిట్టింగ్,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సమయాల్లో ఆయా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు. కళాశాలల ఉద్యోగ , సిబ్బంది ఎలాంటి మాస్ కాపీయింగ్ లకు తావివ్వకూడదన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రశ్న పత్రాల నిలువ మరియు తరలింపుతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద అలాగే జవాబు పత్రాలు నిలువ ఉంచే స్ట్రాంగ్ రూములవద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. కేంద్రాలకు దగ్గర ఉన్న జిరాక్స్ కేంద్రాలపై నిఘా ఉంచి పరీక్ష రాసే సమయాలలో షాపులను మూసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎం స్థాయిలో వైద్య సిబ్బంది ఏర్పాటుతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల ద్వారా హోదా కలిగిన ఉద్యోగ సిబ్బందిని అవసరమైన మేరకు పరీక్షల విధులకు కేటాయించాలని, విద్యార్థులు నిర్ణీత సమయంలో పరీక్షలకు హాజరయ్యే విధంగా ఆర్టీసీ సంస్థ ద్వారా అవసరమైన ప్రాంతాలలో బస్సుల సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని, పోస్టల్ శాఖ ద్వారా జవాబు పత్రాల బండల్స్ సిద్ధం చేసే ప్రక్రియను జాగ్రత్తగా చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్షం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న వెట్టి హనుమంతప్ప (55) గురువారం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్ ఐ శివప్రసాద్ శర్మ, వీఆర్వోలు నగేష్, ఎర్రిస్వామి వీఆర్ఏలు ఎర్రి స్వామి, ఓబులప్ప, మహేంద్ర, మహేష్, హరినాథ్, మల్లికార్జున మృతి చెందిన హనుమంతప్పకుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపున దహన సంస్కారాలకు 25,000 రూపాయలను ఇవ్వడం జరిగింది. మృతి చెందిన వీఆర్ఏ హనుమంతప్పకు భార్య అంజనమ్మ, కుమారుడు కృష్ణ ఉన్నారు.

## ఇది వైకాపా ఎన్నికల హడావుడి డీఎస్సీ

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దార్థ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా అధికారంలోకి వచ్చి 56నెలలు గడిచినా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీని పట్టించుకోని జగన్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తున్న తరుణంలో కేవలం 6100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ప్రకటిస్తామని హడావుడి చేయడం నిరుద్యోగ ఉపాధ్యాయుల కంటి తుడుపు చర్యలేనని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ్ విమర్శించారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ్ విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో, గత శాసనసభ ఎన్నికల ప్రచార సమావేశాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల చేస్తామని గొప్పలు చెప్పి, వాటి భర్తీకి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. నిరుద్యోగుల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడానికి ఎన్నికల హడావుడి డీఎస్సీ నీ తెర మీదకు తెచ్చారని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటనలు డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినట్లు చెప్పారు. చివరికి చలో సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడి చేసిందని, ఈ సందర్భంగా నే వందలాదిమంది నిరుద్యోగులపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని, ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి మరిన్ని పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమలు చేయాలనుకోవడం ప్రభుత్వ ప్రభుత్వ దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. అప్రెంటిస్ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6100 పోస్టులను భర్తీ చేయాలనుకోవడం నిరుద్యోగ ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. గత నాలుగేళ్ల నుంచి పది లక్షల మంది నిరుద్యోగ ఉపాధ్యాయులు ఖాళీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని, తక్షణమే ఖాళీలను పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నిరుద్యోగ ఉపాధ్యాయులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# రాయదుర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

**మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**



**రాయదుర్గంటౌన్ న్యూస్ :** రాయదుర్గం నియోజవర్గం నుంచి తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని మాజీ మంత్రి, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ఆయన రాయదుర్గం నివాసంలో హెచ్. సిద్దాపురం తాండాకు చెందిన పలువురిని కండువాలు వేసి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలు రకాల వదంతులు రావడం సర్వ సాధారణమన్నారు. తాను ఎంపి గా వెళ్తానని వస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మకూడదని తెలిపారు. మరో 15 ఏళ్ల పాటు తాను రాయదుర్గంలోనే ఉంటానని, అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని తనను చంద్రబాబు నాయుడు పంపించారని కాలవ గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తాను గెలిచాక పూర్తి చేస్తానన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే తన సంకల్పమన్నారు. దానికి తమ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులు ఉంటాయన్నారు. కాబట్టి ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, రాయదుర్గంలో నిలిచేది, గెలిచేది తానే అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, మకాసి వేంకటేశులు, సంజు నాయక్, డీ . నాగరాజు నాయక్, డీ.తిప్పేస్వామి నాయక్, డీ.కృష్ణ నాయక్, డీ.రామ వల్లి నాయక్, డీ.మంజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతి చంద్రబాబుతోనే సాధ్యం

**ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రగతి చంద్రబాబు న్యాయకత్వం లోని తేదేపా ప్రభుత్వానికే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో తెదేపాని గెలిపించి చంద్రబాబును రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవడం మనందరి బాధ్యత అని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచాయతీలో చిన్న కౌకుంట్ల, మైలారం పల్లి, రాచేపల్లి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే కేశవ్ పాల్గొన్నారు.తెదేపా శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటా తిరుగుతూ మహాలక్ష్మి పేరుతో అమలయ్యే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న జగన్ ప్రభుత్వం నిబంధనల పేరుతో వివక్ష తో పథకాల అమలుకు పాతరేసినట్లు విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై కేసులు బనాయించి జైలుకు పంపడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. తెదేపా అధికారంలోకి వస్తే ఎలాంటి నిబంధనలు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని గ్రామస్తులకు తెలిపారు. అంతకు మునుపు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కేశవ్ కు ఘన స్వాగతం పలికి హారతులతో పూలమాలలు వేసి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రు.7.5 లక్షల సాయం

## చెక్కు అందజేసిన ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం మేజర్ న్యూస్:** పేదవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని చెప్పి, ఆదుకునే గొప్ప హృదయం ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని రాయదుర్గం నియోజవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. రాయదుర్గం పట్టణంలో నాలుగో వార్డ్ లో ఎంపీ పరిమళ సీఎం రిలీఫ్ పండుకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ నిధులు మంజూరవడంతో ఏపీఐఐసీ చైర్మన్, రాయదుర్గం నియోజవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి రూ.7,50,000లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. మెట్టు గోవిందరెడ్డి స్వయంగా బాధితలు ఇంటికి వెళ్లి చెక్కును అందజేయడంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగులు నింపుతోందన్నారు. ఆపద కాలంలో ఈ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి చేదోడు ఉంటూ, ఆపదలో అన్నలా సంక్షేమ పథకాలతో ఆదుకోవడానికి ఎప్పుడు ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డ్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ హెల్త్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే వైవిఆర్



**అనంతపురం మేజర్ న్యూస్ :** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం కండ్లపల్లి గ్రామంలో రూ.90లక్షలతో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రమును గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో కండ్లపల్లి,గ్రామంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న రైతులకు ఏ గ్రామంలో కూడా ఇబ్బంది లేకుండా పనిచేయాలని దృఢ సంకల్పంతోనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తానని పాదయాత్ర సమయంలో హామీ ఇచ్చారు. హామీలో భాగంగానే గ్రామ స్వరాజ్యం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉండాలని సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రైతుబజార్ కేంద్రాలు రైతులకు అన్ని రకాల మందులు మరియు హెల్త్ సెంటర్లలో ప్రజలకు ఉపయోగపడే వైద్యం కూడా చేయాలని విధంగా హెల్త్ క్లినిక్ లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే 2024లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. మనమందరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడల పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, ఎద్దులపల్లి సర్పంచుల పోరం అధ్యలు నాగేశ్వర్ రెడ్డి, కండ్లపల్లి సర్పంచ్,రామ్మోహన్ రెడ్డి, తిరుమల రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, హనుమంతు రెడ్డి, పెన్నోబులేసు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి, ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కత్రిమల సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, అనంపల్లి సర్పంచ్ నారాయణస్వామి, నరసింహ, కృష్ణారెడ్డి, పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ మీసాల రామచంద్ర, మాజీ మండల కన్వీనర్, రామచంద్ర రెడ్డి, రెక్కల చంద్రశేఖర్ రెడ్డి, బోర్ల పుల్లయ్య, పరమేష్ రెడ్డి, గొర్ల సుంకన్న, మైనార్టీ నాయకుడు గౌస్, సళ్ళు, సూరి, రాజు, పుల్లా సురేంద్ర, నాగేష్ యాదవ్, మరియు మాజీ సర్పంచులు., ఎంపిటిసి సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మవరంలో ఉద్రిక్తత..

మొదటి పేజీ తరువాయి

మెటీరియల్తో ధర్మవరంకు చేరుకున్నారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గోనుగుంట్ల ఉచితంగా చేపడుతున్న నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దీంతో గోనుగుంట్ల సూర్యనారాయణకు పోలీసులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు జరగడంతో అక్కడ ఉద్రికత్తత వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యేఒత్తిడికి తలొగ్గి అభివృద్ధి పనులను ఎలా అడ్డుకుంటారంటూ పోలీసులపై గోనుగుంట్ల అనుచర వర్గం ఆరోపణలు గుప్పించారు. ఎమ్మెల్యేకు తొత్తుగా మారిన కొందరు పోలీసు అధికారులు గోనుగుంట్ల అనుచరులపై దాడిచేసి తీవ్రంగా గాయ పరిచారు. కొందరికి బట్టలు చినిగిపోగా పోలీసుల దాడులో పలువురు కార్యకర్తలకు రక్తగాయాలయ్యాయి. ధర్మవరంలోని మార్కెట్ యార్డ్ వద్ద దాదాపు రెండున్నర గంటపాటు రణరంగంగా మారింది. అయితే రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా గోనుగుంట్ల వర్గం సహకరించడం పట్లపలువురు వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. 11గంటలకు పోలీసులు మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణను అరెస్టు చేసి బలవంతంగా పోలీసు వాహనంలో తరలిస్తుండగా కార్యకర్తలు ఒక సైన్యంగా అడ్డుగా నిలిచారు. అప్పుడు కూడా, అరగంట సేపు పోలీసులు, గోనుగుంట్ల వర్గీయుల. మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరికి గోనుగుంట్లను ధర్మవరం టూటౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

### అసలు ఉద్రిక్తతతకు కారణమేమిటంటే ?

ధర్మవరం పట్టణంలో ప్రదానరోడ్లన్నీ గుంతల మయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రోడ్లు భవనాల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మీరు ఎప్పుడులోగా గుంతలను పూడ్చుతారు. ఆ లోపు చేయకపోతే తానే గుంతలను పూడ్చివేయిస్తానంటూ గత నెల 16న అనుచరులతో లేఖను ఆర్అండ్ బి అధికారులకు అందజేశారు. అయినా స్పందించకపోవడంతో జనవరి 24న గోనుగుంట్ల సూర్యనారాయణ స్వయంగా ఎస్ఈని కలిసి సమస్యను వివరించారు. వారం లోగా గుంతలను పూడ్చుతామని హామీ ఇచ్చారు. వారంలోగా ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే తామే సొంత ఖర్చులతో రోడ్లు వేస్తానంటూ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో గురువారం రోడ్డు మరమ్మతులు చేసేందుకు అవసరమైన సామాగ్రిని తరలిస్తున్న సమయంలో నెరవేర్చకపోతే తామే తనసొంత ఖర్చులతో రోడ్లు వేస్తానంటూ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో గురువారం రోడ్డు మరమ్మతులు చేసేందుకు అవసరమైన సామాగ్రిని తరలిస్తున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే రూ.4 కోట్లతో రోడ్డు పనులు చేస్తామంటూ ఇదే రోజే హాడావుడి చేయడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

### గోనుగుంట్ల ఆగ్రహం

ప్రజా సమస్యలను తమ సొంత ఖర్చులతో పరిష్కరిస్తామంటే ఎమ్మెల్యే కేతిరెడ్డి పోలీసులను ప్రయోగించి అడ్డుకోవడం ఆయన దివాలాకోరు తనానికి నిదర్శనమన్నారు. గుడ్మార్నింగ్ పేరుతో దోచుకునే వ్యక్తికి ప్రజాసమస్యలు ఎలా తెలుస్తాయని ఆయన మండిపడ్డారు. నాలుగున్నర ఏళ్లకాలంలో గుంతలు పూడ్చలేని ఆయన తాము అల్టిమేటం ఇచ్చి పనులు మొదలు పెట్టెసమయంలో శంకుస్థాపన చేయడం ఆయన నియంతృత్వ దోరణికి అద్దం పడుతోందన్నారు. తనదిప్రజాపక్షమని ఎమ్మెల్యే కేతిరెడ్డిది ప్రజాభక్షణ అని దుయ్యబట్టారు.

### పోలీసుల కొట్టడంతో పలువురికి గాయాలు

-మార్కెట్యార్డ్వద్ద జరిగిన గోనుగుంట్ల, పోలీసులకు మధ్య ఉద్రిక్తత జరిగింది. గోనుగుంట్లను అరెస్టు చేసే క్రమంలో ఆయన వర్గీయులు పోలీసు వాహనానికి అడ్డుకోవడంతో పోలీసులు వారిని కొట్టారు. దీంతో గోనుగుంట్ల అనుచరుడు తారక్తోపాటు పలువురికి తీవ్రగా యాలయ్యాయి. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, చిలకం సూర్యనారాయణ రెడ్డి, తుంపర్తి పరమేష్, దేవేంద్ర నాథ్ రెడ్డి, రెడ్డప్ప, రాప్తాటి రాము, శేఖర్, దస్తగిరి, బొడెగల గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# గోనుగుంట్లపై కేసు నమోదు

- **మరో 29 మందిపైకూడా కేసు నమోదు**

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణతోపాటు మరో 29 మందిపై పట్టణ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను మరమత్తులు చేసి విషయంలో అటు గోనుగుంట్లకు ఇటు పోలీసులమధ్య వాగ్వవాదం చోటు చేసుకోవడంతోపాటు పనులు చేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు వాద్వవాదానికి దిగారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించారన్న నెపంతో గోనుగుంట్లతో పాటు మరో 29 మందిపై 143,145,188,341,రెడ్విత్, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు వన్ టౌన్ సీఐ సుబ్రమణ్యం తెలిపారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించి పలు మృతుల కుటుంబాలను, అనారోగ్యాల బారిన పడిన వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలను పరా మర్శించి వారికి మనో ధైర్యాన్ని నింపారు. అండగా ఉంటుందని తన చేతనైనంత సహా యాన్ని అందించి నా కుటుంబాన్ని ఆదుకుం టానని భరోసా కల్పిం చడం జరిగింది. బాసం వారిపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యుడు మహేందర్ రెడ్డి మృతి పై ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పొరకల రమణ, మం డల కన్వీనర్ కే. సూర్యనారాయణ, ఆయా గ్రామాల వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదిత రులు ఉన్నారు.



## హిందూపురం బిజెపి ఎంపీ అభ్యర్థిగా కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామిజీ

అగళి మేజర్ న్యూస్ : హిందూపురం బిజెపి ఎంపీ బరిలో కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామిజీ పోటీ చేస్తున్నట్లు బిజెపి మడకశిర అసెంబ్లీ మాజీ కన్వీనర్, మాజీ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈరచిక్కప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఈ రచిక్కప్ప మాట్లాడుతూ పరిపూర్ణానంద స్వామి కి తమ మద్దతు తెలిపారు. ఎన్నికల బరిలో పరిపూర్ణానంద స్వామి పోటీ చేస్తే నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి నాయకులు తో ప్రచారం చేసి స్వామీజీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఈరచిక్కప్ప ను పరిపూర్ణానంద స్వామీజీ శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు.



## జయహో బీసీ కార్యక్రమానికి తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 3న నిర్వహించనున్న టిడిపి జయహో బిసి కార్యక్రమానికి మండలంలోని బీసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ టిడిపి తోనే బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ ,వాల్మీకి సాధికారిక అధ్యక్షుడు కందులు ఓబుళపతి ,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజా రమేష్, సుబ్బర హరికృష్ణ, గాలి నరసింహులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

### – నియోజకవర్గ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్

అగళి మేజర్ న్యూస్: స్థానిక ఆర్కే కళ్యాణమండపంలో నేడు శుక్రవారంఉదయం 10 గంటలకు జరిగే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్ మాజీ మంత్రి నరసే గౌడ్ మడకశిర తాలూకా ఇన్చార్జి ఈరలక్కప్ప వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి వైఎస్ఆర్సీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి హెచ్బీ నరసే గౌడ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి లు హాజరై మంత్రి పర్యటనకు స్థలాన్ని పరిశీలించారు.నేడు మండలకేంద్రంలోని ఆర్కే కళ్యాణ మండపంలో మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకుల కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున మండలంలోని వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపిటీసీలు బూత్ కమిటీ జెసిఎస్ కన్వీనర్లు మండల కన్వీనర్లు తప్పకుండా హాజరు కావలని వారు కోరారు. ఈరలక్కప్ప ను రానున్న ఎన్నికల్లో ఆదరించాలని తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ జెసిఎస్ కన్వీనర్ మహేంద్ర, ఎంపీటీసీ సభ్యులు మంజుల సతీష్, లింగమ్మ బసవరాజు సర్పంచ్ సరస్వతి పూల వ్యాపారి ఏంటి రంగనాథ్ వెంకటస్వామి, కోఆప్షన్ సభ్యులు నాసిర్ సాబ్, సర్పంచులు కృష్ణప్ప, గంటా నాగరాజు శ్రీనివాస్, కంబదపల్లి నాగేంద్ర, జయ కుమార్, వెంకటస్వామి, మధుడి వినయ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా నాయకుడి భౌతిక కాయానికి నివాళులర్పించిన పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్):మండలం లోని ఓబులం పల్లి పంచాయతీ ప్రసన్నయపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎజ్జే చెన్నప్ప గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించగా, తెదేపా నాయకు లతో కలసి గ్రామానికి వెళ్లి చెన్నప్ప భౌతిక కాయానికి పూలమాలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పరిటాల సునీతమ్మ . కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల్ రెడ్డి , తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోజుకొకటి బయట పడుతున్న కేతిరెడ్డి అవినీతి

- రేగాటిపల్లిలో సొసైటీ భూములు తన వారికి కట్టబెట్టారు
- ఎక్కడ చూసినా కోట్ల రూపాయల భూములు కాజేస్తున్నారు
- ఇప్పటికే అధికారులు, సిబ్బంది సస్పెండ్ అవుతున్నారు
- వైసీపీ నాయకులు లాక్కున్న భూములను తిరిగి తీసుకుంటాం
- పోలీసులు వైసీపీ ట్రాప్ లో పడి రౌడీ షీట్లు, పీడీ యాక్టులు పెట్టొద్దు
- టీడీపీ వచ్చాక ఇబ్బందులు పడతారు... పరిటాల శ్రీరామ్ హెచ్చరిక

**రాప్తాడు, మేజర్‌న్యూస్ :** ఐదేళ్ల పాటు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రేగాటిపల్లిలోని కోట్ల రూపాయల సొసైటీ భూముల అన్యాక్రాంతం పై శ్రీరామ్ తీవ్రంగా స్పందించారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ధర్మవరం రూరల్ మండల మాజీ ఎంపిపి వేణుగోపాల్ రెడ్డి, తాడిమర్రి మండల జనసేన అధ్యక్షులు చంద్ర తో కలసి మీడియాతో మాట్లాడుతూ రేగాటిపల్లిలో బ్రిటీష్ కాలంలోనే 13వందల ఎకరాల భూమి సొసైటీ పేరు మీద ఉండేదన్నారు. పరిటాల రవీంద్ర హయాంలో దీనిలో 900 ఎకరాలు పేదలకు పంచిపెట్టారని అన్నారు. అప్పట్లో ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంగా ఉండే రేగాటిపల్లిలో అంతా వ్యవసాయం చేసుకుని శాంతియుతంగా జీవించాలని ఆరోజు భూ పంపిణీ చేశారన్నారు. కానీ 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ భూమిలో 3వందల ఎకరాలు హౌసింగ్ ప్లాట్లకు కేటాయించారని.. ఆ తర్వాత 2012లో కేతిరెడ్డి ఎమ్మెల్యేగా ఉండగా.. మళ్లీ భూ పంపిణీ చేశారన్నారు. అప్పటికే అక్రమాలపై టీడీపీ, స్థానిక నేతలు పోరాడారన్నారు. కానీ తాజాగా ఈ భూముల్లో మళ్లీ భూ పంపిణీ చేశారని.. అది కూడా అంతా వైసీపీ వారికేనన్నారు. స్థానికేతరులకు ఎక్కడో ఉద్యోగాలు చేసుకునే వారికి, పైగా వైసీపీ సర్పంచికి 13ఎకరాలు ఇచ్చేశారన్నారు. ఆ సర్పంచి యధేచ్ఛంగా ఫెన్సింగ్ వేసి మొక్కలు నాటుకున్నాడని శ్రీరామ్ అన్నారు. ఇలాంటి వాటిపై మీడియా సాక్ష్యాధారాలతో సహా రాస్తే వారిపై దూషణలకు దిగుతారని విమర్శించారు...

**కేతిరెడ్డి అరాచకరాలకు అధికారులు బలవుతున్నారు..**

కేతిరెడ్డి చేసిన అక్రమాలు రోజుకు ఒకటి బయటకు వస్తున్నాయని శ్రీరామ్ అన్నారు. కేతిరెడ్డి సహకారంతో రేగాటిపల్లి సర్పంచ్ కేశాపురం, యలక్కుంట్ల గ్రామాలలో ఉన్న తమ బంధువులకు కూడా ఇక్కడ భూపంపిణీ చేశారన్నారు. గతంలో సోలార్ భూములు కూడా ఇలానే లాక్కున్నారని ఆరోపంచారు. టీడీపీ హయాంలో ఇచ్చిన పట్టాలను మళ్లీ తీసుకుని.. నీ అనుచరులకు దక్కేలా చేస్తున్నావంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే హౌసింగ్ కూడా ఆన్ లైన్, ఆఫ్ లైన్ పద్దతిలో పట్టాలు ఇచ్చి.. ఆఫ్ లైన్ పట్టాలను మీ అనుచరులు బెదిరించి



లాక్కోవడం అమ్ముకోవం, లేదా వారి పేర్ల మీదకు మార్చుకోవడం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బత్తలపల్లి మండలం నల్లబోయిన పల్లిలో కూడా ఇలా వైఎస్ఆర్ హయాంలో ఇచ్చిన భూములు కూడా లాగేసుకుని.. విదేశాల్లో ఉన్న వారి పేర్ల మీద చేసుకున్నారన్నారు. కేతిరెడ్డి చెప్పినవన్నీ చేస్తూ తహసీల్దార్లు, వీఆర్ఓలు ఇతర సిబ్బం ది సస్పెండ్ అవుతున్నారన్నారు. ఇప్పుడు ఇలా ప్రజలకు దక్కాల్సిన భూములు కాజేసిన వారు తాత్కాలికంగా సంతోషంగా ఉండొచ్చు కానీ.. రేపు అధికారంలోకి వచ్చాక కచ్చితంగా వాటిని ప్రజలకు చెందేలా చేస్తామని.. అంతే కాకుండా అక్రమాలు చేసిన వారు జైలుకు వెళ్లక తప్పదన్నారు. కేతిరెడ్డి ఇలాంటి పనులు చేసే బదులు తన అనుచరులకు, నమ్ముకున్న వారికి తన వద్ద ఉన్న వందల ఎకరాలను పంచిపెడితే బాగుండేదన్నారు. ఆరోజు మూడు లక్షలతో ఎకరా కొన్నారని అదే ధరతో ఇస్తే వారు కూడా సంతోషిస్తారన్నారు..

**ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్.లో కూడా అక్రమాలే.. పోలీసులు కూడా ఇబ్బంది పడక తప్పదు**

కేవలం భూదందాలే కాకుండా ఎన్ఆర్ఈజీఎస్‌లో కూడా భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారని శ్రీరామ్ ఆరోపించారు. ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో మొక్కలు పెంపకం పేరుతో భారీ అవినీతి చేస్తున్నారన్నారు. ఒక్కో పంచాయి తీలో కోటి రూపాయల దాకా అవినీతి జరిగి ఉండొచ్చన్నారు. అలాగే చనిపోయిన వారి పేర్లతో నేటికీ ఉపాధి బిల్లులు పడుతున్నాయని.. ఇవి ఎవరికి చేరుతున్నాయో ఆయా గ్రామాల్లో అందరికీ తెలుసన్నారు. ఇదంతా ఎమ్మెల్యే కేతిరెడ్డి చెబితేనే చేస్తున్నామని కొందరు పరోక్షంగా చెబుతున్నారన్నారు. ఎమ్మెల్యే గ్రామాలకు వచ్చినప్పుడు.. ఏవైనా కార్యక్రమాలకు అయ్యే ఖర్చులను మేమే భరించాలని.. అందుకే ఇలా అవినీతికి తెరలేపినట్టు కొందరు చెప్పుకుంటు న్నారని శ్రీరామ్ ఆరోపించారు. ఈ మూడు మండలాలకు ఒకరే ఎంపిడీఓ ఉన్నారని.. ఆమె మరీ ఇంతగా రాజకీయ నేతలకు మద్దతుగా సహకరించడం సరైంది కాదన్నారు. చివరకు ఎమ్మెల్యే తమ్ముడు వెళ్లినా.. హడవుడి అంతా ఇంతా చేయడం లేదని శ్రీరామ్ అన్నారు. మరోవైపు నియోజకవర్గంలో తప్పులు ఒకరు చేస్తే.. శిక్షలు మరొకరికి పడుతున్నాయన్నారు. ప్రజల కోసం, అధికార పార్టీ పై పోరాడుతున్న వారి మీద రౌడీషీట్లు, పీడీయాక్టులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు. చిన్న చిన్న విషయాలకు కూడా పీడీ యాక్టులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. అదే మేము ఏమైనా చేయవచ్చని బరి తెగించి చేస్తున్న వైసీపీ నాయకులపై కేసులు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. తంబాపురం సర్పంచ్ జయరామిరెడ్డి విషయాన్ని శ్రీరామ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాజకీయ నాయకుల ట్రాప్‌లో ప్రజలు పడొద్దని పోలీసులు గతంలో చెప్పే వారని.. కానీ ఇప్పుడు పోలీసులు వైసీపీ ట్రాప్‌లో పడొద్దని చెప్పే దౌర్భాగ్య పరిస్థితి వచ్చిందన్నారు. రేపు ఈ విషయాలపై కోర్టులకు వెళ్తామని.. నాయకులు చెప్పినట్టు వింటే బలయ్యేది మీరేనని శ్రీరామ్ అన్నారు. అది కూడా ఎంతో దూరం లేదని.. కేవలం 15రోజులు మాత్రమే ఉందన్నారు. ప్రజలంతా ఈ వైసీపీ ప్రభుత్వానికి భయపడాల్సిన పని లేదని..ఇప్పుడైనా ధైర్యంగా ముందుకు రావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు. భూదోపిడీతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్కరికీ బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## వైసీపీ కార్యకర్తల సమావేశం

### – పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని కమ్యూనిటీ హాల్ వద్ద వైసీపీ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసిపి హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ,కదిరి ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బూల్ బాషాలు హాజరయ్యారు. నాయకుడు వజ్ర భాస్కర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షు డు జగదీశ్వర్ రెడ్డి, అటవీ అభివృద్ధిశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ జ్యోతి మండల కన్వీ నర్ కొత్త రంగారెడ్డి, షామీర్ భాష ,బాబ్జాన్, అల్లా బకాష్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దే శం చేశారు. ఈ సంద ర్భంగా పలువురు వక్త లు మాట్లాడుతూ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని కార్యకర్తలకు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టాక కుల మత బేధాలు లేకుండా పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందుతున్నాయని తెలిపారు. అనంతరం కదిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ బాషా మాట్లాడుతూ కదిరి నుండి ఎన్ పి ఎన్పి కుంట రోడ్డు పరిస్థితిని సీఎం దృష్టికి తీసుకువెళ్ళామని, సీఎం జగన్మోహన్ రెడ్డి స్పందించి రోడ్డు కాం ట్రాక్టర్లు సంప్రదింప చేసి త్వరలోనే వేపించుకోండి అంటూ ఎమ్మెల్యే అభ్యర్థికి తెలపడం జరిగిందన్నారు.అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో ఎంపీ కుంట మండలం మరికొమ్మదిన్నె పంచా యతీ జోకుల గ్రామా నికి చెందిన టిడిపి నాయకుడు బుల్లెట్ బాబా తో పాటు పలు వురు ఎంపీ కుంట టిడిపి వారు వైయ స్సార్సిపి కండువా కప్పించుకొని వైయస్సార్సీపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.



# కోనాపురం ఎస్సీ కాలనీని సందర్శించిన సబ్ కలెక్టర్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ డివిజన్ స్థాయి సమావేశం అనంతరం పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని కోనాపురం ఎస్సీ కాలనీ సందర్శించడానికి విచ్చేసిన పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఐఏఎస్‌కు సత్యసాయి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎంఎన్ మూర్తి అలాగే డివిజన్ స్థాయి సఫాయి కర్మచారి స్కావెంజర్స్ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యురాలు జి సుకన్య, వెంకటేశులు, నరసింహులు, ఎమ్మార్పీఎస్ పెద్దన్న, కాలనీవాసులు పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. తదనంతరం కాలనీ మొత్తం పరిశీలించి స్మశాన వాటికకు మరుగుదొడ్లను డ్రైనేజ్ కాలవలను వాటర్ సప్లై లైన్లను కాలనీవాసులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా స్మశాన వాటికకు ఉన్న స్థలానికి రాస్తా ప్రహరీ గోడ అందుకు చేతి బోరు అలాగే ఎస్సీ కాలనీకి సంబంధిత భూ సమస్యలను పరిష్కారం కావాలని ఏసి కాలనీవాసులు కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ ఈ విషయాలపై కమిషనర్‌కు విఆర్‌ఓకు ఆర్ఐ కు తెలియజేస్తూ గొందిపల్లి గాలి మరల భూమి విషయంపై కోనాపురం ఎస్సీ కాలనీ నివాసులు నకిలీ రసీదుల మీద సంతకాలు చేయించుకున్న విషయంపై పరిహారం కోసం విన్నవించుకోవడం జరిగింది. కలెక్టర్ కార్యాలయానికి వచ్చి సంప్రదించండి అని బాధితులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి కోనాపురం గ్రామస్తులందరూ సబ్ కలెక్టర్ విచ్చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల వ్యయంతో ధర్మారం పట్టణంలో ఫోర్ లైన్ రహదారికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం అవినీతితో నాసిరకం రోడ్డు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని వారు మండిపడ్డారు. టెండర్లు పూర్తి అయిన తర్వాత సొంత నిధులతో రోడ్డు వేస్తానంటూ నాటకాలు ఆడుతారా అని మాజీ ఎమ్మెల్యే పై మండిపడ్డారు. తొలుత కళా జ్యోతి సర్కిల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు పనులకు గాను నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ 5వ తేదీన నాలుగు కోట్లు విడుదల చేస్తూ జీవో చారి చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పట్టణ పరిధిలో 6.62 కిలోమీటర్ల పొడవున రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. గతంలో ధర్మారంలో ఎక్స్ ఎమ్మెల్యే సూర్య వేసిన రోడ్డు పట్టుమని పది నెలలు గడవకముందే శిథిలావస్థకు చేరుకొందని వారు మండిపడ్డారు. నాసిరకం పనులు మెటీరియల్ వాడటం వలన ప్రధాన కూడలిలో గుంతలు పడడం జరిగిందన్నారు.సూరి హయాం మొత్తం అవినీతి అక్రమార్జనతో ప్రజలకు హేవగింపు కలగడంతో గత ఎన్నికల్లో ఇంటికి పంపిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కమిషనర్ రాముకుమార్, ఆర్ఎన్బి ఈఈ సంజీవయ్యతో పాటు పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్థోవైద్య శిబిరం

**- డాక్టర్ తాహీర్ అహ్మద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధి కోటా స్కూల్ వెనుక భాగానగల షిఫా హాస్పిటల్ లో ఈ నెల మూడవ తేదీ శనివారం ఉచిత ఆర్తో ఎముకల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు షిఫా హాస్పిటల్ అధినేత డాక్టర్ తాహిర్ అహ్మద్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కీళ్లు అరిగిపోవడం, ఎముకలు వంకర పోవడం, కండరాలు పట్టుకోవడం, కీళ్లవాతం, రుమటాలజీ సమస్యలు, కండరాల నరాల బలహీనత, తిమ్మిరీలు, కాళ్లు మంటలు, మోకాళ్లు, తుంటి మార్పిడి లకు మంచి వైద్య చికిత్సలను ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ పెంచల ప్రదీప్ బట్టచే నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా పిఆర్పి/మోకాళ్ళ నొప్పులకు ప్లాస్మా ఇంజక్షన్ కూడా ఇవ్వబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9059111313 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

# మండల టిడిపి నూతన ప్రచార కమిటీ ఏర్పాటు

**-ప్రతి ఒక్కరూ పనిచేసి టిడిపికి విజయాన్ని అందిద్దాం**
**-మాజీ జడ్పీ చైర్మన్ ఓబిరెడ్డి**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఎన్నికలు సమీపిస్తున్నాయి ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా పనిచేసే టిడిపికి విజయాన్ని చేకూర్చి సైకో జగన్ ను ఇంటికి పపాల్సిన అవసరం ఎంతైనా ఉందని జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం నందు మండల ప్రచార కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, గోర్తి మహేష్ చౌదరి,సర్పంచు ముత్యాలప్ప చౌదరి, చిగిచెర్లరాఘవరెడ్డి,ముచ్చురామి క్రిష్ణ, రాంపురం శీన, బిల్లేశీన, అమర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓబిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త నీ బద్ధతితో చేసిం టిడిపి అభ్యర్థి పరిటాల శ్రీరామ్ భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. శుక్రవారం నుంచి మండలంలోని ప్రతి గ్రామంలో కి ఇంటింటా భవిష్యత్తు గ్యారెంటీ పేరిట ఆరు పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. ప్రతి కార్యకర్త ఇప్పటినుంచి పూర్తిగా పార్టీ కోసం కేటాయిస్తే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడిన ప్రతి ఒక్కరికి సమూచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత కూడా శ్రీరాముల పైన ఉంటుందన్నారు. పరిటాల శ్రీరామ్ కూడా కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటారని అందులో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దన్నారు. మీరు చేయాల్సినంత ఇకనుంచి అభ్యర్థి విజయానికి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# మెగా డీఎస్సీ అని నిరుద్యోగులను దగా చేసిన జగన్

**- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికే పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన జగన్, సీఎం అయ్యాక ఐదేళ్లు ఆ మాటే మరిచిపోయాడని, మెగా డిఎస్సీ అని నిరుద్యోగులను దగా చేశాడని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికే పార్థసారథి పేర్కొన్నారు. ఎన్నికల తరువాత 2021వ సంవత్సరంలో 18,520 ఖాళీలు భర్తీ చేయాల్సి ఉండగా, 2023 వ సంవత్సరంలో కేవలం 8,388 ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పారు. ఎన్నికల రెండు నెలల ముందు 6,100 పోస్టుల భర్తీకి డిఎస్సీ ప్రకటించడం జగన్ చేసిన మెగా మోసం అని తెలిపారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు డిఎస్సీ ప్రకటించి మరో మోసానికి తెరలేపారని విమర్శించారు. గత 5 సంవత్సరాలుగా నిరుద్యోగులను పట్టించుకోని జగన్ రెడ్డి వారి పట్ల కపట ప్రేమ నటిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ యువత జగన్ మాయలో పడి మరొక్కసారి మోసపోవద్దని చెప్పారు. జగన్ రెడ్డికి అన్ని దారులు మూసుకుపోయాయని, ఓటమికి చేరువలో ఉన్నారని తెలిపారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన సవితమ్మ



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం చిన్నకోడిపల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్తల కీర్తిశేషులు పరమేషప్ప కుమారుడు రాము గత 5 నెలల క్రితం ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకొంటుడగా చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి నివాళులు అర్పించి అంత్యక్రియలు కోసం ఆర్థిక సహాయం అందచేశారు. అలాగే రొద్దం మండలం గోనిమేకపల్లి బాబు వాళ్ళ నాన్న అకస్మాత్తుగా చనిపోగా ఇంటికి వెళ్లి భౌతిక కాయనికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి నీరుగంటి వీరాంజీ నేయులు, కల్లుకుంట హనుమంత రాయుడు, ఐ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, చెన్నకేశవులు, సిద్దన్న, తాడంగిపల్లి లింగప్ప, రొద్దం శంకర, పెద్దగువ్వలపల్లి తిమ్మయ్య, క్రిష్టప్ప, రొద్దకంపల్లి కదిరప్ప, కుర్లపల్లి రామంజి, ఎల్ఐసి గంగాధర్, ఈడిగ దేవరాజు, ఆదినారాయణ, నంజుండా, అంజి, స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిపో ఆదాయానికి ప్రయాణికులు సహకరించాలి

**- ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం ఆర్టీసీ డిపో ఆదాయానికి ప్రయాణికులు, వ్యాపారస్తులు సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం–పులివెందల రూట్ లో లక్కీ డిప్పు లాటరీను ప్రయాణికుల సమక్షంలో డ్రా చేశారు. మొదటి బహుమతిగా పులివెందుల ప్రయాణికులు జి. కృష్ణమూర్తి, ద్వితీయ బహుమతిగా ఈ. నాగయ్య మీర్జాంపల్లి, తృతీయ బహుమతిగా కె. రామచంద్ర– పులివెందల కు లాటరీలో బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ బహుమతులను డిపో మేనేజర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్, సిబ్బంది, ఏ డీ సీలు, అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత వారి సిబ్బంది దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ పంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు లెప్రసీ ఎలా వస్తుంది? వ్యాధి లక్షణాలు, వ్యాధి రాకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టి వ్యాధి నిర్మూలన పక్షోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కుష్టి వ్యాధి లక్షణాలలో కాళ్లల్లో బలహీనత, చేతివేళ్లలో బలహీనత, కళ్ళు మూసుకుపోవడంలో ఇబ్బంది, శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ఎరుపు రంగుతో కూడి ఊపినట్లుగా ఉన్న మచ్చలు, లావుగా, నొప్పిగా లేక జూమ్ కలిగినటువంటి నరములు, లేప్రా రియాక్షన్ అనునవి లక్షణాలు అని తెలిపారు. తెలిపారు. పై లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని పరీక్షతోపాటు చికిత్స అన్ని ఆసుపత్రులలో ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్ అప్రోజ్, సర్పంచు గంగమ్మ, ఆశా కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



## 3న విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని నల్ల సింగయ్యగారి పల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 3న ( శనివారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల దాకా సబ్ స్టేషన్ మరమ్మ తులు కారణంగా విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బాలకృష్ణ నాయక్ గురువారం ఓ ప్రకట నలో తెలిపారు. అందు కోసం రైతులు, ప్రజలకు తెలియజేస్తు న్నామని పేర్కొన్నారు. ప్రజలు సహకరిం చాలని ఏఈ కోరారు.

## భవన నిర్మాణ కార్మికులకు మాజీ మంత్రి పల్లె మద్దతు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : గత మూడు రోజు లుగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని భవన నిర్మాణ కార్మికులు రిలే దీక్షలు చేపట్టారు. గురువారం వీరికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మద్దతు, సంఘీభావం తెలిపారు. ప్రతి భవన నిర్మాణ కార్మికునికి ఇంటి స్థలము, ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయమైన మీ డిమాండ్లను, ప్రభుత్వం పరిష్కరించాలని, ఏ విధంగా ప్రమాద బీమా 20 లక్షలు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం ఎవరి సమ స్యలు పట్టించుకోదని, రాబోయే రోజుల్లో తెలు గుదేశం ప్రభుత్వం, అధికారంలోకి వస్తుం దని, మీ డిమాండ్లు తప్పక తీరుస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల సమస్య లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్ రెడ్డి, ఆర్ఎంపీ జాకీర్, ఎంపీటీసీ శ్రీనివాసులు, తెలు గుదేశం నాయకులు పీట్ల సుధాకర, అంజ నప్ప, చవట కిష్టయ్య, సిఐటియు నాయకులు, శ్రీరాములు, కుళ్లాయప్ప, భవన నిర్మాణ కార్మి కులు పాల్గొన్నారు.

## తోటలో అగ్ని ప్రమాదం..



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలం పిన్నదరి పంచాయతీలోని పూల ఓబుయలపల్లి గ్రామంలో గురువారం నాడు రైతు ఎలంకూరి నారాయణరెడ్డి మామిడి తోట కంచకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు బుధవారం రాత్రి నిప్పు పెట్టారు గ్రామనికి చెందిన రైతు నారాయణరెడ్డి తనకున్న 9 ఎకరాల పొలంలో గత పది సంవత్సరాల క్రితం మామిడి తోట సాగు చేశారు అందులోనే చుట్టూ టేకు చెట్లు అల్లనేరేడు పెంచుతూ కంచెను ఏర్పాటు చేసుకున్నారు మామిడి తోట కంచకు నిప్పు మామిడి 10 అల్లా నేరేడు 10 టేకు చెట్లు డ్రిప్పు పరికరాలు కాలిపోయాయి దురుద్దేశపూర్వకంగానే నిప్పు పెట్టారు అని రైతు తెలిపారు . గురువారం తోటకు వెళ్లిన తోట కాపరి ఇది గమనించి రైతుకు తెలపడంతో ఆయన వెళ్లి కాలిన కంచెను పరిశీలించారు కంచే కోసం ఏర్పాటుచేసిన రాతి దూలాలు విరిగిపోయాయి దాంతోపాటు కంచె అనుకొని ఉన్న పది మామిడి చెట్లు 10 టేకు చెట్లు అల్లనేరేడు10 తో పాటు చేసిన డ్రిప్పు వైరు సైతం కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తమపై కొందరు దుర్వేశ పూర్వకంగానే ఈ విధంగా చెట్లను కాల్చి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు పోలీసులకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు రైతు తెలియజేశారు. ఈ నిప్పుఅంటుకోవడం వల్ల సుమారు మూడు లక్షల పెగా వాటిని నష్టం తింటుందని బాధిత రైతు తెలిపారు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

## మద్యం సేవించి వ్యక్తి మృతి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోనే సిరివరం గ్రామంలో సిరికల్చర్ రేరింగ్ షెడ్ లో ఓ వ్యక్తి మద్యం సేవించి మృతి చెందినట్లు సిరివరం ఇంచార్జ్ కానిస్టేబుల్ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఓ పట్టు రైతుకు తిరుమల దేవరపల్లి కి చెందిన రాజ్ కుమార్(36) అనే వ్యక్తి కూలీ పనులకు వెళ్లారు బుధవారం పగటి సమయంలో దాదాపు మూడు,నాలుగు సార్లు రాజ్ కుమార్ మద్యం సేవించినట్లు తోటి కూలీలు తెలిపారు. సాయంత్రం 5 గంటల సమయంలో షెడ్ ముందున్న ఓ మంచంపై అతను పడుకున్నాడు. రాత్రి 7:30 సమయంలో పట్టుపురుగులకు ఆకు వేసి రేరింగ్ షెడ్ లో పనిచేస్తున్న కూలీలు,యజమాని ఇంటికి వెళ్లాలని అతన్ని తట్టి లేపడం జరిగిందన్నారు. అతడు ఎంతకీ లేవకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచి అతని గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అతడు చనిపోయినట్లు పలువురు తెలుపగా రాత్రి 11 గంటల సమయంలో 100 ఎమర్జెన్సీ నెంబర్ కు పట్టు రైతు ఫోన్ చేయడం జరిగిందన్నారు. 100 నుండి విషయం అందిన వెంటనే కానిస్టేబుల్ అక్కడ చేరుకొని రాజ్ కుమార్ ను పరిశీలించగా మృతి చెందినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు .విషయాన్ని ఎస్సై గోపికి అందజేశాను అన్నారు. రాజ్ కుమార్ తల్లి నారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ గంగాధర్ తెలిపాడు. మృతుడి భార్య 8 సంవత్సరాల క్రితం చనిపోయిందన్నారు అప్పట్నుండి అతడు మద్యం కు బానిస అయ్యాడని కానిస్టేబుల్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# యువతకు భవిష్యత్తు కనబడుతోంది : కందికుంట

**- కార్మికుల హక్కులు నిర్వీర్యం....పవన్ కుమార్ రెడ్డి**
**- వైసీపీ, బిజెపిలను వీడి.. టిడిపిలోకి చేరిక**



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల విసుగు చెం దిన యువకులు తమ భవిష్యత్తు ఏమిటని ప్రశ్నిస్తూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా చంద్ర బాబుకే ఉందనే నమ్మ కంతో వైసీపీ, బిజెపి నుండి పెద్ద ఎత్తున యువకులు తెలుగు దేశం పార్టీలో గురు వారం కదిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టీడీపీ లోకి చేరారు. మండల పరిధిలోని పరాకువాండ్ల పల్లి కి చెందిన యువతతో పాటు బిజెపి మండల కన్వీనర్ రెడ్డప్ప రెడ్డి, నాగిరెడ్డి, ముస్లిం యువకులు టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్య క్రమానికి వచ్చిన కందికుంట వెంకట ప్రసాద్, వాల్మీకి విద్యా సంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి హాజరు కాగా హాజరు కాగా, పార్టీ శ్రేణులు ప్రజలు డప్పులతో పూలతో బాణ సంచా పేల్చుతూ హారతులతో ఘన స్వాగతం పలికారు. చేరికల అనంతరం ఏర్పాటు చేసిన సభలో కందికుంట మాట్లా డుతూ ఈ నాలుగు న్నర సంవత్సరాల కాలంలో విసిగి వేశారిన యువకులు ముందు చూపుతో వ్యవహరించడం సంతోషించదగ్గ విష యం అన్నారు. రాను న్న ఎన్నికల్లో ఏ విషయంపై కూడా అలసత్వం వహించరాదని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ ప్రభుత్వం లో కార్మికులకు కర్షకు లకు రక్షణ కరువై వారి హక్కుల తో పాటు వారికి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమా లన్నీ ఆగిపోయాయని, ఆ నిధులను పక్కదారి మళ్ళించి కార్మికులకు మొండి చేయి చూపించిందని వాల్మీకి విద్యాసంస్థల అధినేత పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. కదిరి నియోజకవర్గంలో కష్టమొచ్చిన ఎవరికైనా ముందుగా గుర్తొచ్చే గడప కందికుంట వెంకటప్రసాద్ గడపే నని, గత 20 సంవత్స రాలుగా స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రతి గ్రామంలో అభివృ ద్ధి పనులతో పాటు అందరికీ సూపరిచితు డైన కందికుంట వెంకట ప్రసాద్ ను టిడిపి జనసేన శ్రేణులతో పాటు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసు కొని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ప్రయాణం చేయాలని బాలసముద్రం జనసేన ఎంపిటిసి అమర కార్తికేయ, జనసేన మండల కన్వీనర్ రమణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీ నర్ బీగం శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు దేశాయ్ విదురు శేఖర్ రెడ్డి, దేశాయ్ ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్య దర్శి నాగేంద్ర ప్రసాద్, మహిళా నాయకురాలు తోట సరోజమ్మ, శోభ రాణి,రాజారెడ్డి మునెప్ప, వల్లేపి గంగరాజు, పీజీ మల్లికా ర్జున, దస్తగిరి, మహబూబ్ బాషా, జియావుల్లా, ఉత్తన్న నాయక్, శ్రీరాముల నాయక్, మాజీ ఎంపి టిసి బాలప్ప, యువ నాయకుడు కిషోర్, ఓబులేసు, ఎస్సీ సెల్ చిన్నప్ప, చంద్రప్ప, మంజు, నాగేంద్ర, నగేష్ తోబాటు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి పర్యటన వ్యూహం ఫలించేనా?

**-అసమ్మతి వీడి ఒక్కతాటిపై నేతలు కలిసి వచ్చేరా!**

**మడకశిర మేజర్ న్యూస్ :** వైకాపాలో ట్రబుల్ షూటర్ గా పేరుగాంచి రాజకీయ చదరంగంలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఎన్నో సత్ఫలితాలు సాధించి పెట్టారు పార్టీకి .అందులో ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలోనే స్థానిక సంస్థల్లో వైకాపా బావుటాను ఎగురవేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం మడకశిరలో పర్యటించనున్న నేపథ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించు కుంది .ఉమ్మడి జిల్లాలోనే వైకాపా గాలిలో సైతంనియోజకవర్గంలో జడ్పిటిసి స్థానాల్లో టిడిపి, ఇండిపెండెంట్ జడ్పిటిసి రెండు స్థానాలు గెలిచి వైకాపా పార్టీ మడకశిర నియోజకవర్గంలో బలహీన పడింది అన్న సంకేతాన్ని ఆనాడే అధిష్టానానికి ఎన్నికల ఫలితాలు ద్వారా తెలియ వచ్చింది.ఎంపికైన ఎమ్మెల్యే నేత నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించకపోవడంతో ప్రతిపక్షాలు విమర్శించే విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శల తో పబ్బం గడుపుతూ వచ్చిన ఆ పార్టీకి చికిత్స చేయాల్సిన అవసరం గుర్తించిన అధిష్టానం ఆ దిశగా అడుగులు వేస్తున్నది.అందులో భాగంగానే తొలిసారిగా మడకశిర నియోజకవర్గ ఇన్చార్జిగా ఈరలక్కప్పను ప్రకటిస్తూ అధిష్టానం చర్యలు తీసుకోంది. అనూహ్యంగా ఈరలక్కప్ప పేరు తెరపైకి తీసుకో రావడంతో అందరూ విస్మయానికిలోనయ్యారు. ఈ నేపథ్యంలోనే క్రమక్రమంగా ఈరలక్కప్ప చాప కింద నీరులా అందరినీ కలుపుకుంటూ నియోజక వర్గ వ్యాప్తంగా కలియ తిరుగుతూ నేతలు, కార్యకర్తలతో మమేక మౌతూ శాసనసభ్యునికి అతని అనుచర వర్గానికి కంటిమీద కునుకు కరువైంది. ఈ నేపథ్యంలోనే మంత్రి రాకా కంటే ముందుగా ఎమ్మెల్యే సైతం యాదవ కళ్యాణ మంటపంలో ఆయన అనుచరగణంతో సమావేశం నిర్వహించి చివరి వరకు టికెట్ కోసం ప్రయత్నిస్తానంటూ పేర్కొనడం గమనార్హం. ఇది ఇలా ఉండగా వైకాపా పార్టీలోనే రెండు వర్గాలుగా భిన్న స్వరాలు వినిపిస్తూ ఉంటే పార్టీ కార్యకర్తల్లో నిస్తేజం, నిస్పృహ ఆవహించిన నేపథ్యంలో మంత్రి రాక ప్రాధాన్యతను సంతరించుకుంది.మంత్రి సమావేశాలతో పాటు పలువురు నేతల స్వగృహాలకు స్వయంగా వెళ్లి రావడానికి కూడా పక్క ప్రణాళికరూపొందించుకోవడంతో మంత్రి అందరిని ఒక్క తాటిపైకి తెచ్చి ఈరలక్కప్ప వెన్నంటి ఉండాలని, కృత నిశ్చయంతో పని చేయాలన్నసంకేతాన్ని ,ఇవ్వనున్నారు అన్న భావన వక్తం అవుతోంది. ఒకవేళ పార్టీ నిర్ణయాన్ని ,అధిష్టానాన్ని ధిక్కరించి క్రమశిక్షణా చర్యలకు అధిగమించే ఏ క్యాడర్ స్థాయి నేతలు, కార్యకర్తలు పనిచేసిన అధిష్టానం దృష్టిలో వేటు తప్పదు అన్న సంకేతాలు ఇవ్వనున్నారు. ఇప్పటికే గాడి తప్పిన పాలకుల తీరును దారిలో పెట్టాలన్న సంకల్పతోనే ఐదు మండలాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేయనున్నారు.

## ఉపాధ్యాయుడు అదృశ్యం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని బొసం వారిపల్లి గ్రామానికి చెందిన ఎస్జిటి ఉపాధ్యాయుడు మహీధర్ రెడ్డి (34) మంగళవారం ఉద యం నుంచి అదృశ్య మైనట్లు తండ్రి రామకృ ష్ణారెడ్డి తెలిపారు. తండ్రి రామకృష్ణారెడ్డి తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహిదర్ రెడ్డి అమడగూరు మండలం గుండు వారిపల్లి పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న ట్లు తెలిపారు. మంగళ వారం ఉదయం పాఠశాలకు వెళ్తున్నట్లు చెప్పి క్యారియర్ సైతం కట్టించుకుని వెళ్లినట్లు పేర్కొన్నారు.

ఆ తర్వాత మహీధర రెడ్డి కనిపించలేదని, సెల్ ఫోన్ , ద్విచక్ర వాహనం, హెల్మెట్, చెప్పులు కదిరి రూరల్ మండలంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఈ విషయాన్ని కదిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు మహిందర్ రెడ్డి ఏమైనా ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఎవరైనా హత్య చేశారా? కోణంలో పోలీసులు విచారణలో ఉన్నట్లు తెలిసింది. కాగా గతంలో మహేందర్ రెడ్డి ప్రేమించి ఓ అమ్మా యిని ప్రేమించాడని, ఆ ప్రేమ విఫలమైనట్లు బంధువుల ద్వారా తెలిసింది. పెళ్లికూడా కాలేదన్న మనస్థాపం సైతం ఉపాధ్యాయుడిలో నెలకొందని బంధువులు వాదనగా ఉంది. ఉపాధ్యా యుడు అదృశ్యమైన సంఘటన తీవ్ర ఆందో ళన నెలకొంది.

## పొలంలో విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి

ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని తువం క పల్లి గ్రామ పొలాల్లో విద్యుత్ వైర్ తగిలి నజ్జప్ప నాయుడు (65) అనే వ్యక్తి గురువారం మృతి చెందాడు. మృ తుడు కుమారుడు చంద్ర శేఖర్ పిర్యాదు మేరకు.. మృతుడు కూలీ పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం తువంకపల్లి కి చెందిన వెంకటరామిరెడ్డి, నాజ్జప్పనాయుడు కి ఫోన్ చేసి తన పొలం లో కరెంట్ లైన్ తెగిపోయిందని, కరెంట్ వైర్ లాగడానికి చేను వద్ద కు రమ్మని పిలవడం జరిగింది. ఇద్దరు కలిసి కరెంట్ పని చేసుకుం టూ ఉండగా అనుకోకుండా కరెంట్ వైర్ షాక్ కొట్టడం జరిగిందని, మేము అక్కడికి వెళ్లి చూడగా కరెంట్ షాక్ తగిలి చనిపో యినట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మా నాన్న చనిపోయి నాడని పిర్యాదు పోలీ సులకు చేయడం జరిగింద. మృతిడిని పోస్ట్ మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి

### – అనంతలో మెగా బైక్ ర్యాలీ ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఎం.గౌతమి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలు నివారించేందుకోసం జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న కే.ఎస్.ఆర్ బాలికల జూనియర్ కళాశాల వద్ద జాతీయ రహదారి భద్రతా మాసోత్సవము సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నెల రోజులపాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు అతివేగంగా డ్రైవ్ చేయడం జరుగుతోందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా, ఫోర్ వీలర్స్ వాహనదారులు సీట్ బెల్ట్ లేకుండా నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నారని, అవగాహన కల్పిస్తున్నా తెలిసి కూడా తప్పిదాలు చేస్తున్నడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ప్రాణం విలువ ఎంతో గొప్పదని, కుటుంబమంతా ఒకరిపైనే ఆధారపడి ఉంటారని, ఒక చిన్న తప్పిదం ద్వారా కుటుంబాలు ఇబ్బందులు పడడం ఎన్నో సందర్భాల్లో మనం చూస్తున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా నివారించాలని, భద్రతపై మరింత అవగాహన కల్పించాలని రహదారులు మరియు భవనాల శాఖ అధికారులు, ఇతర అధికారులు సమన్వయంతో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. హెల్మెట్ వాడడం వల్ల కలిగే ఉపయోగాలు, దానిద్వారా ప్రమాద తీవ్రత ఏ విధంగా తగ్గించుకోవచ్చు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఎన్నో పెద్ద ప్రమాదాలను నివారించవచ్చునారు. రహదారి భద్రతపై జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓ జి.వెంకటేష్, డిటిసి వీర్రాజు, ఐ.అండ్.పిఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఆర్అండ్బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, రహదారుల శాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### – ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో 26,000 ఇల్లు మంజూరు అయినాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న ఇల్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి సకాలంలో బిల్లులు చెల్లించాలని సిమెంట్ పంపిణీ బిల్లులు చెల్లించడంలో అలసత్వం ప్రదర్శించకూడదని ఆదేశించారు. సమయం లేదని రెండు నెలల లోపల గృహ నిర్మాణ పనుల ప్రగతి చూపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలు పునాదులకే పరిమితం అయిన నిర్మాణాలు విషయమై అధికారులతో సమీక్షించారు. త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి చంద్రమౌళి రెడ్డి, నియోజకవర్గస్థాయి డి ఈ లు ఏఈలు పాల్గొన్నారు.

## కదిరి మున్సిపల్ కమిషనర్గా ఎం. కిరణ్ కుమార్



కదిరి, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. అందులో భాగంగానే కదిరి మున్సిపల్ కమిషనర్ ఎం.కిరణ్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కదిరి మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న శ్రీహరి బాబును అనంతపురం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా బదిలీ చేసింది. నూతన కమిషనర్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## వైసీపీ పాలనలో విసిగిపోయిన ప్రజలు : మాజీ మంత్రి పల్లె

### – మాజీ మంత్రి పల్లె అధ్వర్యంలో టీడీపిలోకి పలువురి చేరిక

అమడగూరు, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని, వైసిపి పాలనలో విసిగి పోయిన నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. అమడ గూరు మండలం మహమ్మదాబద్ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అధ్వ ర్యంలో నిలువురా తిపల్లి, కస్సముద్రం 50 కుటుంబాలు టీడీపి లోకి చేరాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పల్లె మాట్లాడుతూ జగన్మో హన్ రెడ్డి పాలనలో అభివృద్ధి పడకేసిందని దోచుకోవడం దాచుకో వడం తప్ప ప్రజలకు ఆయన చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అందరూ వైసీపీని వీడి తెలుగు దేశంలో చేరుతున్నా రని అన్నారు. చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రి అయి తేనే రాష్ట్రం బాగుపడుతుందన్న బలమైన నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. కాబట్టి ప్రజలంతా తెలుగు దేశం జనసేన కూట మిని కోరుకుంటు న్నారు. తెలుగుదేశం నాయకులు మాట్లా డుతూ పుట్టపర్తిలో పల్లె రఘునాథ్ రెడ్డిని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును గెలిపిం చుకోవాలని అందుకో సం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

### – వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందించిన జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శంకర నారాయణ, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు నాయకులను కార్యకర్తలను కోరారు. బుక్కరాయసముద్రం మండలంలోని నీలాంపల్లి, జంతులూరు, కొర్రపాడు, నీలారెడ్డిపల్లి, రోటరీపురం, రెడ్డిపల్లి, అమ్మవారిపేట, రేకులకుంట, దయ్యాలకుంట పల్లి, వెంకటాపురం చెన్నంపల్లి, బొమ్మలాటపల్లి, సంజీవపురం కె కె. అగ్రహారం గ్రామాల్లో వీరాంజనేయులుతో కలసి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు. ముందుగా నీలాంపల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన మీద నమ్మకంతో నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని మీ ఆశీస్సులతో గెలిపించాలని విన్నవించుకున్నారు. సమన్వయంతో అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధి కొరకు మరియు అందరికీ అందుబాటులో ఉంటూ నా వంతు కృషి చేస్తానని తెలిపారు. వారు మాట్లాడుతూ... జగనన్న అందించిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మేలు జరిగిందన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల ఇంచార్జ్ ఆలూరు రమణా రెడ్డి,మాజీ సర్పంచ్ సాకే నారాయణస్వామి,పూల నారాయణస్వామి,ముసలన్నఎంపీటీసీ శివారెడ్డి ,గంగరాజు,మండల సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ పాఠశాల తనిఖీ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని ఎస్ హనుమంతనపల్లి పాఠశాలను ఎంఈఓ శ్రీధర్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా లెసన్ ప్లాన్స్, టీచర్ డైరీస్, సిఎల్ రిజిస్టర్, టీచర్ అండ్ స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్, ఎండీఎం బిల్స్ ఎండీఎం రిజిస్టర్, విద్యార్థుల పరీక్ష పత్రాలను, మార్కుల రిజిస్టర్, విద్యార్థుల పఠన సామర్థ్యాలను, పేరెంట్స్ కమిటీ రిజిస్టర్ లను పరిశీలించడం జరిగింది. నాడు నేడు పనులను, ఎలక్ట్రికల్ వస్తువులను పరిశీలించారు.



## వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక

### – పార్టీ కండువా వేసి ఆహ్వానించిన కందికుంట



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని పట్నం పంచాయతీ వీరేపల్లి పేట, ఏటిగడ్డ తండాకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్ఆర్ సీపీని వీడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన శాంతు, వంశీ, నారాయణ స్వామి, నరేష్, మధు, గంగప్ప, కృష్ణ, అంజి నప్ప, ఏటీగడ్డ తండా కు చెందిన వెంకటేష్ నాయక్, శాంత నాయక్, శంకర్ నాయక్, మునే నాయక్, రాజశేఖర్, సాయి ప్రకాష్, పెద్దల క్ష్మే నాయక్,లక్ష్మే నాయక్, రమణ నాయక్ లు ఉన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో మీ బూత్ పరిధిలో అత్యధిక మెజార్టీ సాధించేలా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశవులు, సురేష్ బాబు, హనుమంతు రెడ్డి, రమేష్ నాయక్ లు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో వెనకబడిన ప్రాంతాలకు అన్యాయం..

### – సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏపీకి, వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ గురువారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. ఏపీ బీజేపీ నాయకులు రాయలసీమ డిక్లరేషన్, రాయలసీమ గర్జన అంటూ ఇక్కడ గొప్పలు చెప్పడం తప్ప, ఢిల్లీ బిజెపి నాయకులు ఈ ప్రాంత అభివృద్ధికి చెల్లి గోవా ఇవ్వడం లేదన్నారు. విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి 7 వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. రాయలసీమలో నెలకొల్పిన కేంద్ర సంస్థలు కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసెన్ పరిశ్రమలు, టెక్స్టైల్ పార్కు, కడప ఉక్కు పరిశ్రమ, కర్నూలులో రూ 400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై విశాఖపట్నం కారిడార్ వంటి హామీల లో గత పది సంవత్సరాల బిజెపి పాలనలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజల్లో అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డంగా ఉపయోగించుకొని రామనామ స్వరంతో ప్రజల్ని మాయ చేయాలని చూసిందన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను ప్రజలందరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మెగా డీఎస్సీ అని దగా చేసిన జగన్‌మోహన్ రెడ్డి

**-మాటతప్పడం మడమ తిప్పడం జగన్ మోహన్ రెడ్డికే చెల్లు**
**-తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు రెండు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ ముఖ్యమంత్రి జగన్ సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని సవితమ్మ విమర్శించారు. జగన్ అధికారం చేపట్టిన నాలుగేళ్ల 10 నెలల కాలంలో ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఇప్పుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని అన్నారు. అబద్దాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్, ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డీఎస్సీ ఇస్తా అన్నారని గుర్తు చేశారు. గిరిజన యువతకు ప్రత్యేక డీఎస్సీ అన్నారని, ఇప్పుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6 వేల పోస్టులు భర్తీ చేస్తానంటున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ అన్నారు. 2021-22 నాటికి ఏపీలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల ఖాళీలు ఉన్నాయి కానీ 8,366 పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారు. ఇప్పుడు అందులో కూడా 2,366 పోస్టులు కోతపెట్టి 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారు. మూడు వారాల్లో ఎన్నికల నోటిఫికేషన్ పరీక్ష ఇంకెప్పుడు ముఖ్యమంత్రి జగన్ అని ప్రశ్నించడం జరిగింది. విద్యామంత్రి బొత్స మాత్రం పూటకోమాట చెబుతూ చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారు. 2014-19 మధ్యలో రెండు మెగా డీఎస్సీలు ప్రకటించి 16,790 మంది నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది. కేవలం ఎన్నికల కోసమే జగన్ ఇప్పుడు నోటిఫికేషన్ పేరుతో నిరుద్యోగుల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు నోటిఫికేషన్ ఇస్తే పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారు, పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారు, ఎన్నికలు సమయానికి ఈ ప్రక్రియ పూర్తి చేయడం సాధ్యమయ్యే పనేనా, ఎంతకాలం ఈ మోసపు వాగ్దానాలు, ఇలా ఎన్నిరోజులు నిరుద్యోగులను ఇలా వంచనకు గురిచేస్తారన్నారు. చిత్తశుద్ధి లేని ఇలాంటి జిమ్మిక్కులు ఆపి సర్దుకోండి, జగన్ మోహన్ రెడ్డి గారు అంటూ వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డ సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాగే జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు సీనియర్ మైనారిటీ నాయకులు జఫ్ రుల్లా ఖాన్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, గోరంట్ల టౌన్ కన్వీనర్ కక్కల రఘునాథ రెడ్డి, గుడిపల్లి మాజీ సర్పంచ్ రంగప్ప, త్రివేంద్ర నాయుడు రమణ చౌదరి, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మారుతి ప్రసాద్, కౌన్సిలర్ గీత హనుమంతు, ఐటీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, కక్కల సాయి రెడ్డి, వాసుదేవరెడ్డి చిన్నపరెడ్డి పల్లి అంజినేయులు, బాబు, సానిపల్లి వెంకటేష్, శ్రీనివాసులు, ఓబులేష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఘనంగా మడివాల మాచిదేవుడు జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు భాగాన రజకుల కులదైవం మడివాల మాచి దేవుడు (ఈశ్వరుడు) జయంతి వేడుకలు అత్యంత వైభవంగా రజక సాధికార కమిటీ శ్రీ సత్యసాయి జిల్లా కన్వీనర్ మాలవంతం నారాయణస్వామి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం నారాయణస్వామి మాట్లాడుతూ రజకుల కుల దైవం యొక్క మహిమలను గూర్చి వారు తెలిపారు. అనంతరం రజకులందరూ కూడా కులదైవాన్ని నిత్యం పూజించాలని తెలిపారు. మడివాల మాచి దేవుని ఆశీస్సులు లేనిదే ఏ కార్యము కూడా విజయవంతం కాదని తెలిపారు. అనంతరం వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్య హై స్కూల్ హెడ్మాస్టర్ నరేంద్ర, మస్తాన్, రామాంజనేయులు, సాకే అక్కులప్ప, సాకే వెంకటేష్, రాజు, తుంపర్తి వెంకటేష్, భాస్కర, ఆ క్కులప్ప, శ్రీనివాసులు, పులేటిపల్లి కృష్ణ, రామాంజనేయులు, రాజు, నాగ శేషు, ఎల్ఐసి ఆనంద్, ఊతప్ప, ఆర్వేటి నాగరాజ్ తదితర రజక సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు.. ఇది దగా డీఎస్సీ

**-పోస్టుల సంఖ్య పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలి**
**- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించిందని, ఇది మెగా డీఎస్సీ కాదని, దగా డీఎస్సీ అని, పోస్టుల సంఖ్య పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట విద్యార్థులతో ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ రమేష్ రెడ్డి కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రామన్న మాట్లాడుతూ అదిగో మెగా డీఎస్సీ ఇదిగో మెగా డీఎస్సీ అంటు ఊరించి నాలుగున్నర ఏళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వనికే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ నాయకుడు హరి అధ్యక్షతన జరిగింది. డీఎస్సీ ప్రతిపాదనని మంత్రి మండలి ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేశారు. అయితే గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులను మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ కోసం డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించి చివరకు మంత్రి బొత్స ఇళ్లు ముట్టడి, ఛలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి, విజయవాడలో నిరాహారదీక్షలు చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగానే వందలాది మంది డివైఎఫ్ఐ నాయకుల పై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది తప్ప మెగా డీఎస్సీ ప్రకటించలేదని ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్ నాటికి జూన్ వరకు రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయుల సంఖ్య ఇందులో చేర్చి పోస్టులు సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండేళ్లు అప్రెంటిష్ విధానాన్ని తీసుకోరావడం ఎమిటి అని ప్రశ్నించారు ఇది ఎప్పుడో రద్దు చేశారని తిరిగి అప్రెంటిష్ విధానాన్ని తీసుకోరావడం సరికాదన్నారు. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే 6100 పోస్టులు భర్తీ అనడం నిరుద్యోగులను మోసం చేయడమే. నాలుగు సంవత్సరాల నుంచి10 లక్షల మంది అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ కోసం ఆందోళనలు కోనసాగుతాయని తెలిపారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు అదే స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## రాష్టాభివృద్ధి జరగాలంటే

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 2024లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది. వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు పథకాల గురించి తెలియజేయాలని ఉద్దేశంతోనే గుంతకల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జితేందర్ గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో 15, 16వ వార్డు ఇంచార్జ్ బొమ్మ మోహన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టి కాలనీలో ఉన్నటువంటి ప్రజలకు అధికారం వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాష్ట్ర మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత సిలిండర్లు రైతులకు ఉపయోగపడే పథకాలను కూడా అందజేస్తామని తెలియజేస్తూ ముందుకు సాగుతూ మనమందరం జనసేన చంద్రబాబు మాటకు కట్టుబడి జనసైనికులు కూడా మన నియోజకవర్గంలో కొంతమంది ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్న పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యక్రమానికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఎందుకంటే 2024లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పత్రా శీన, చీమల రాము, వనూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిల కోసం జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ,గేయానంద్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం చాలా మొండి వైఖరితో నిర్లక్ష్య ధోరణితో ఉందని తెలియజేశారు. ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో గాని నాయకులతో గాని చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాల్సిన ముఖ్యమంత్రి ఆ దిశగా వెళ్లకుండా బుల్డోజర్ పద్ధతిలో వారి ఉద్యమాలను అణిచివేయడం చాలా దుర్మార్గం ఇది హేయమైన చర్య అన్నారు. ఆర్థిక బకాయిలపై వారు ఎంత గట్టిగా ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని, అంగన్వాడీ ఉద్యోగులు లక్షమందికి పైగా పోరాటం చేసినా ఆర్థిక ప్రయోజనం కల్పించలేదన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సును ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలను తీర్చే విధంగా ఉండాలి తప్ప మరి మూర?ంగా వారి ఉద్యమాల పట్ల ఉక్కు పాదం మోపడం మంచిది కాదన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ములను ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం తమ అవసరాలకు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఉద్యోగుల సొమ్మును వాడుకునే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరిచ్చారని వారు నిలదీశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రామప్ప, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర ,జిల్లా కార్యదర్శులు హనుమంత్ రెడ్డి, అర్జున్, రవికుమార్ ,రఘురామయ్య ,సంజీవ్ కుమార్, శేఖర్, వివిధ మండలాల, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులను నిరసిస్తూ

# 8న జిల్లా కలెక్టరేట్ వద్ద దీక్ష

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలో రాష్ట్రం లో మహిళలపై ఏదో ఒక చోట అత్యాచారాలు,హత్యలు, మానభంగాలు, వరకట్న వేదింపులు జరుగుతూనే ఉన్నాయని, ఈ అరాచకాలకు నిరసనగ ఒక్క రోజు దీక్ష చేపట్టినట్లు ఎంఆర్పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి తెలిపారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ ఎన్ని చట్టాలు ఉన్నా మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయని అమే అన్నారు ఎన్నికల సమయంలో మహిళలకు రక్షణగ నేనున్నానని చెప్పుకునే పాలకులు అధికారం వచ్చాక ఏమి జరిగినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, కళమండలి అధ్యక్షురాలు కృష్ణవేణి, కళకారుల సంఘం నాయకులు ఏర్రిస్వామి, మరుగుజ్జుల సంఘం అధ్యక్షులు మద్దిలేటి, ఎమ్మార్పీఎస్ రేకులకుంట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

## – గోనుగుంట్ల భూషణ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఉమ్మడి అనంతపురం జిల్లా

తాడిమర్రి మేజర్ న్యూస్ : పంచాయతీ రాజ్ వ్యవస్థని ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని అందుకు నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు ఎలమంచిలి బాబు రాజేంద్ర ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఆరో తారీకు మంగళవారం చేపట్టామని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ ఒక ప్రకటనలో తెలపారు మాకు రావలసిన నిధులు ఆయన మరొక కార్యక్రమాలకి ఉపయోగించుకున్నారని మా పంచాయతీ రాజ్ నిధులు 8660 కోట్లు కూడా నిధులు దారి మళ్లించారని మాకు న్యాయబద్ధమైన కోరికలు అయిన 16 డిమాండ్లతో దౌర్భాగ్యం ఈ జగన్మోహన్ రెడ్డి కల్పించాడని మాకు న్యాయబద్ధమైన డిమాండ్లు రాష్ట్రంలోని 12918 గ్రామపంచాయతీలోని 8629 కోట్ల రూపాయలు సర్పంచ్ నిధులు వెన్నుపోటు పొడిచారని తక్షణమే మాకు ఆ డబ్బులు తిరిగి చెల్లించాలని. 2022- 2023 సంవత్సరానికి 2010 కోట్లు 2023 -2024 రావాల్సిన 2031 కోట్ల రూపాయలు ఆర్థిక సంఘం నిధులు తక్షణమే మాకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని. గ్రామ వాలంటీర్లను గ్రామ సచివాలయాలను 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం 243 జి 11వ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీలో విలీనం చేసి సర్పంచుల ఆధ్వర్యంలోనే అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని. వైయస్సార్సీపీ నాయకులైన గృహ సారధులు సచివాలయం కన్వీనర్ వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని సర్పంచులకు ఎంపీటీసీలకు గౌరవేత్తలు 3000 నుంచి 15 వేలకు చేయాలని ఎంపీపీ జడ్పీటీసీలకు 30000 రూపాయలు చేయాలని. జాతీయ ఉపాధి హామీ చట్టం 2006 ప్రకారం సర్పంచుల ఆధీనం లోని నరేగా నిధులు పంచాయతీలకు ఇచ్చి పంచాయతీలను ఆదుకోవాలని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి త్రాగునీటి కొళాయి పథకం అయినా జలజీవన్ మిషన్ కు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించి ఆ పథకాన్ని గ్రామాలలో ప్రారంభిం చాలని. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలకు ఒక గ్రామ సచివాలయ ప్రాంత అభివృద్ధి కేటాయిస్తున్న 20 లక్షలు నిధులను మా పంచాయతీ తీర్మానం మేరకే పనులు కేటాయించాలని. క్లాస్ మిత్రులకు గతంలో మాదిరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే జీతాలు చెల్లించాలని. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ సాధన కోసం 73.74 రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243, 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారాలను పంచాయతీలకు బదిలీ చేయనందుకు నిరసనగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ తెలపారు

## జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు సిద్ధమా..

### – కుంచిటి వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు విఎం పాండురంగప్ప



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రములో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమా జగన్ మోహన్ రెడ్డి అంటూ టీడీపీ రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వీ ఎం పాండురంగప్ప పేర్కొన్నారు. గురువారం హిందూపురం లోని స్థానిక ఆర్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు జయహో బీసీ సదస్సు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులుగా కుంటిమద్దిరంగయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా అంబికా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ స్టేట్ కన్వీనర్ విశాలాక్షి కుమ్మరి శాలివాహన స్టేట్ కన్వీనర్ పోతులయ్య, మాజీ జెడ్పిటిసి లు ఆదినారాయణ రామాంజమ్మ మాజీ ఎంపీపీ అంజినప్ప కాపు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పరిమళ హిందూపురం పార్లమెంటరీ డైరెక్టర్ రవికుమార్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు సిద్ధంగా ఉన్నావా మేము ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నామని, రాబోయే ఎన్నికల్లో నిన్ను బంగాళాఖాతంలో కలపడానికి ఈ బీసీ కులాలందరూ ఏకమైజయహో బిసి సదస్సు కార్యక్రమం ద్వారా వాడవాడలా ప్రతి గడపగడపకు ప్రతి ఓటర్లను కలిసి బీసీలకు గత ఐదు సంవత్సరాల కాలంలో జరిగినటువంటి అన్యాయాన్ని వివరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నిరుద్యోగులను దగా చేసేలా మెగా డీఎస్సీ




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నిరుద్యోగులను దగచేసేలా మెగా డీఎస్సీ పేరుతో వైసీపీ ప్రభుత్వం మోసం చేస్తోందని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సంతోష్ కుమార్, కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం చేసిందని ఇది డీఎస్సీ అభ్యర్థుల్లో తీవ్ర అసంతృప్తిని మిగిల్చిందన్నారు. 2019 ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఆశ చూపించి మెగా మోసం చేశారన్నారు. అప్రంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని డీఎస్సీ నోటిఫికేషన్ ప్రతి ఏడాది విడుదల చేస్తామని మెగా డీఎస్సీ ద్వారా 23వేల పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే వైయస్సార్ ప్రభుత్వం పతనానికి కాక తప్పదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## నేడు వైయస్సార్సీపీ సమన్వయ సమావేశం

రొళ్ల, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 12 గంటలకుశ్రీ లక్ష్మి ప్యాటస్ కళ్యాణ మంటపంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గం పరిశీలకులు పోకల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ మండల స్థాయి వైస్సార్సీపీ నాయకుల సమన్వయ సమావేశం ఉంటున్నట్లు మాజీ మంత్రి వర్యులు ఎచ్ బీ నరసేగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త శాంతమ్మ ఆలాగే నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు పాల్గొంటున్నారు. కావున అగలి మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ,వార్డు మెంబర్లు ,జేసిఎస్ ఇంచార్జ్, కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగల్ విండో అధ్యక్షుడు, మండలంలోని డీలర్లు, ఎండి ఆపరేటర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారతులు ,సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్లు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఓటు వినియోగంపై అవగాహన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని బసవన్న కట్ట బురుజు, బస్టాండ్ కూడలిలో గురువారం తహశీల్దార్ రవి కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ఓటు హక్కు వినియో గంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. నమూనా ఈవియం ద్వారా ఓటింగ్ ప్రక్రియ, కౌటింగ్, యంత్రాల పనితీరును క్షుణ్ణంగా వివరించారు. తహసి ల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కునూ ప్రతి ఒక్కరూ వియోగించు కోవాలని, నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రవి, పతి, సిబ్బంది పాల్గొన్నారు

## 4న నాయి బ్రాహ్మణల ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు.. నాయీ బ్రాహ్మణ ఆణిముత్యం.. బీహార్ రాష్ట్రానికి రెండుసార్లు విశేష సేవలు అందించిన జన నాయక్ కర్పూరి ఠాకూర్ కు భారతరత్న పురస్కారం లభించడం నాయీబ్రాహ్మణులు, బడుగు బలహీనవర్గాలు గర్వించదగ్గ విషయమని నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ నాయకులు పేర్కొన్నారు. అనంతపురం జిసేస్ నగర్ జయమానెమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కర్పూరి ఠాకూర్ 100వ జయంతి ఉత్సవాల ప్రారంభానికి ఒకరోజు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారతరత్న ఇస్తున్నట్టు ప్రకటన చేయడం హర్షనియమన్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నాయీ బ్రాహ్మణ ఆణిముత్యం, స్ఫూర్తి ప్రదాత కర్పూరి ఠాకూర్ సేవలను స్మరించుకుంటూ.. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని పునరంకితలు అవుతూ.. ఫిబ్రవరి 4వ తేదీన అనంతపురం జీసస్ నగర్ జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులతో పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఉద్యోగుల సంఘం వెంకటరంగయ్య, గౌరవ అధ్యక్షులు సుబ్రమణ్యం, జిల్లా బి.సి. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిడిగు శ్రీనివాసులు, గౌరవ సలహాదారు శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, జిల్లా సెక్రటరి శివశంకర్, జిల్లా కోశాధికారి నాగరాజు, జిల్లా బి.సి. సంఘం ప్రధాన కార్యదర్శి యస్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పేరుతో మరో మోసం!

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :
రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుం టున్నాడని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ధ్వజమెత్తారు గురువారం పట్టణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతం లో ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తూ నేను ముఖ్యమంత్రి అవగానే ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహి స్తామని, టీచర్ పోస్టు భర్తీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా ముఖ్య మంత్రి కాగానే మెగా డీఎస్సీతో ఉపాధ్యా యులు పోస్ట్ ల భర్తీ చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అధికారం లోకి వచ్చి నాలుగు సంవత్సరాల పది నెల లు పూర్తి కావస్తోంది ఇంతవరకు ఒక డీఎస్సీ నిర్వహించే పాపాన పోలేదనీ విమ ర్శించారు. పాఠశాల విలీనం పేరుతో ఉన్న టీచర్ పోస్టులను రద్దుచేసి విద్యా వ్యవ స్థను నాశనం చేశాడు. అనేక గ్రామాలలో పాఠశాలలు మూత పడ్డాయన్నారు. సుమా రు 25 వేల దాకా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని చూపించ కుండా కేవలం 6వేల డీఎస్సీ పోస్టల్ అంటూ ఎన్నికల ముందు పచ్చి మోసం చేస్తున్నాడని, లక్షలాది మంది నిరు ద్యోగులు లక్షల ఖర్చు పెట్టి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతూ నోటిఫికేషన్ కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. అనేక శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నాడు ఉద్యోగుల పదవి వివరణ వయసు 60 ఏళ్ల వరకు చాలు స్వామి అంటే ఉద్యోగులు ఎవరు అడక్కునే 62 ఏళ్లు పెంచి నిరుద్యోగుల మీద గుడిబండ వేశాడు. రాష్ట్రం లో లక్షలాది మంది నిరుద్యోగులు, విద్యా వంతులు ఎవరు కూడా జగన్ మాయ మాటలకి మోసాలకి పోకుండా 60 రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఓడించినందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



## వచ్చే విద్యా సంవత్సరంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలను పెంచాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
వచ్చే విద్యా సంవత్సరంలో అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలను పెంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి పాఠశాలలో సీట్లు కేటాయించాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డి సి ఓ కార్యాలయంలో పిడిఎస్యు నాయకులు వినతి పత్రం అందజేశారు. జి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ప్రతి ఏడాది దరిదాపుగా 12,000 మంది పైగా దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే ఇందులో 1200 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు కల్పిస్తున్నారన్నారు. అంటే అప్లై చేసిన 100% మందిలో 10 శాతం మందికి మాత్రమే ప్రవేశాలు కల్పిస్తూ మిగిలిన విద్యార్థులకు ఒకరకంగా అన్యాయమే జరుగుతుందని చెప్పాలి .ఇది కరువు ప్రాంతం కావడంతో కార్పొరేట్ ప్రైవేటు కళాశాలలో లక్షల రూపాయలు పోసి తల్లిదండ్రులు పిల్లల్ని చదివించలేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పుడున్న పరిస్థితులలో తల్లిదండ్రులకు కానీ విద్యార్థులకు కానీ సమాజంలో గాని అంబేద్కర్ గురుకుల పాఠశాలల మీద మంచి గౌరవం ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని రెండు మండలాలకు ఒక కొత్త అంబేద్కర్ పాఠశాలను అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ గురుకులల్లో ఎస్ ఎస్ ఆర్ ఏజెన్సీ సెక్యూరిటీ గార్డులకు తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల దోచుకుంటుందని విమర్శించారు. జిల్లాలో సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఎస్ఎస్ఆర్ ఏజెన్సీ ని రద్దుచేసి సెక్యూరిటీ గార్డులను ఆప్కాస్ లోకి చేర్చాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో అనంతపురం నగర కార్యదర్శి కే సాయికిరణ్, నగర కమిటీ సభ్యులు చైతన్య, అమర్, బాలుపోతన్న ,భరత్, పాల్గొన్నారు.



# పట్ర కులస్తులకు మేలు చేసిన వైఎస్ కుటుంబాన్ని మరువం..

**– సామాజిక ,రాజకీయ గుర్తింపు ఇచ్చిన వైఎస్ కుటుంబం –పట్ర కులస్తులు.**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గతంలో ఓసీలుగా పిలువబడుతున్న వ్యవసాయ ఆధారంగా ఎటువంటి గుర్తింపు లేక దుర్భర జీవనం సాగిస్తున్న పట్ర కుల స్తులను బిసి–ఏ కేటగిరి క్రిందకు మార్చి సామా జిక రాజకీయ ఆర్థిక రంగాలలో ప్రాధాన్యత కల్పించిన దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మేలు మరువ లేమని, వారి కుటుం బానికి అన్నివేళలా అండగా ఉంటామని గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, కొండగట్టుపల్లి సర్పంచ్ పాపయ్య పేర్కొన్నారు. దశాబ్దాలుగా కొండకో నలలో వ్యవసాయం, పశు పెంపకం ద్వారా దుర్భర జీవనం సాగిస్తున్న అల్పసం ఖ్యాకులైన పట్ర కులస్తులు ఎదుర్కొం టున్న సమస్యలు ఇబ్బందులకు తోడు తమ కులాన్ని ఓసి కేటగిరిలో ఉన్నందున విద్యా ఉపాధి, రాజకీ య రంగాలలో తగు ప్రాధాన్యత లభించక పడుతున్న ఇబ్బందు లను పరిష్కరించా లంటూ గత ప్రభు త్వాల దృష్టికి తెచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. స్వర వైయస్ఆర్ దృష్టికి తాము ఎదుర్కొం టున్న సమస్యలు బాధ లు తీసుకొని రావడం తో స్పందించిన ఆయ న ముఖ్యమంత్రి కాగా నే తమ సమస్యల పరిష్కారానికి, తమ అభివృద్ధి కోసం తక్షణమే ఓసి జాబితా నుండి పట్ర కులస్తు లను బిసి ఏగా మార్చా రని తద్వారా బీసీలు కు ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు సంక్షేమ పథకాలు, రాజకీయ పదవులలో రిజర్వేషన్ సౌకర్యాలు అందాయని, తద్వారా పట్ర కులస్తుల లో పలువురు ,విద్యా ,ఉపాధి ఉద్యోగ, రాజ కీయ పదవులు పొంద డం జరిగిందన్నారు. తద్వారా పట్ర కులస్తు లు సమాజంలో గౌరవ ప్రదమైన గుర్తింపు పొందడం జరిగింద న్నారు.తమ కులానికి చేసిన మేలు మరవక వైయస్ కుటుంబానికి, ఆయన కుమారుడు ఏర్పాటు చేసిన వైకా పా పార్టీకి అండగా ఉంటాం అన్నారు. మండల పరిధిలోని మల్లేపల్లి,



గుట్టకింద పల్లి, సిరగారిపల్లి, మద్దన్నగారి పల్లి, చిత్ర వారిపల్లి తదితర గ్రామాలలో సుమారు 8000 మందికి పైగా జీవనం సాగిస్తున్నా రని, సొంత వ్యవసా య భూములు, సొంత ఇల్లు లేక ఆర్థిక ఇబ్బం దులు పడుతున్న పట్ట కులస్తులు ఎదుర్కొం టున్న సమస్యలను గుర్తించి తమ గ్రామా లలో నిరుపేదలకు పక్కా ఇల్లు, సాగు భూములకు పట్టాలు, నిరుపేదలకు పింఛన్లు అందించి, సరియైన మౌలిక వసతులు లేని తమ గ్రామాలకు రహదారులు మౌలిక వసతులను కల్పించి తమ సమస్యలు తీర్చే ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించిన ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంతో కృషి చేశారని వారు చేసిన సేవలు మరువ లేనివన్నారు. తమ కులస్తులు, తమ గ్రామాల అభివృద్ధికి చేయూతను అందిం చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైకాపా పార్టీ సైతం తమ అభి వృద్ధికి ఎంతో చేతని చ్చిందని, వారు చేసిన సేవల రుణం తీర్చు కోలేనిది అన్నారు. వైకాపాకి ధర్మారం శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డి కి రానున్న ఎన్నికలలో అండగా నిలచి మండ లంలో అఖండ మెజార్టీ సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండగ ట్టుపల్లి ఉప సర్పంచ్ శేఖర్, గంగి నాయు డు, రామాంజనే యు లు, రాములు, ఓబు లేసు, మహేష్, నరహ రి, రాజు బాబు, సురేం ద్ర, పూజారి చంద్ర పలు గ్రామాలకు చెందిన పట్ల కులస్తుల పెద్దలు హాజరయ్యా రు.

## హర్షవర్ధన్‌కు బహుమతులు..



శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలో టిడిపి యాప్ ద్వారా నియోజకవర్గంలో టాప్ గా నిలిచిన హర్షవర్ధన్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి పంపించిన సైకిల్ బహుమతి, తెలుగుదేశం పార్టీ జెండాను నవీన్ కుమార్ కు శింగనమల మండలం వెస్ట్ నర్సాపురం గ్రామం లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతిని దండు శ్రీనివాసులు గురువారం అందజేశారు. మీదుగా బహుమతులు అందుకుంటున్న హర్షవర్ధన్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ టిడిపి యాప్ ద్వారా ఎప్పటికప్పటికీ యాప్ లో పంపించే సమాచారాన్ని ప్రజలకు చేరువేసి తెలుగుదేశం పార్టీ కృషికి పనిచేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ గుర్తించి వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప ,బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, రంగస్వామి, దండు సతీష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేశు గురువారం ఒక ప్రోగ్రాంలో తీవ్రంగా ఖండించారు. కేంద్ర ఓటాన్ బడ్జెట్ ప్రవేశ పెడుతూ బడ్జెట్ సమావేశాల్లో దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వాస్తవాలకు బహు దూరంగా మాట్లాడారన్నారు.ఉన్నత విద్యారంగంలో 28% విద్యార్థినీల ఎన్ రోల్ మెంట్ పెరిగిందనడం, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43% గా ఉందని ప్రపంచంలోనే ఇది అత్యుత్తమమైనది అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యావిధానం అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు విద్యారంగానికి లేవని, నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.

## చెర్లోపల్లి ప్రాజెక్టులో శవమై తేలిన ఉపాధ్యాయుడు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మం డలంలోని చెర్లోపల్లి ప్రాజెక్టు నందు ఆమడగూరు మం డలం లోని గుండు వారిపల్లి పాఠశా లలో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు మహేంద్ర రెడ్డి (34) గురువారం శవమై తేలాడు. కదిరి రూరల్ పోలీసు ల వివరాలు మేరకు.. నల్లమాడ మండలం బాసంవారిపల్లి గ్రామా నికి చెందిన ఉపాధ్యా యుడు మహేంద్ర రెడ్డి బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వచ్చి నట్లు తెలిపారు. ఆపై అదృశ్యమయ్యాడని , ప్రాజెక్టు వద్ద ద్విచక్ర వాహనం సెల్ ఫోను, హెల్మెట్ ఉండటాన్ని గమనించి పోలీసు లకు ఫిర్యాదు. గురువారం ప్రాజెక్టులో శవమై కనిపించాడని, మృతు డి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉచిత వివాహ కార్యక్రమానికి ఎస్ఐకి ఆహ్వానం

బుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి దేవస్థానం ఆవరణలో శ్రీలక్ష్మినరసింహ స్వామి సన్నిధిలో ఈనెల 14వతేది (మాఘ మాసం) కదిరి జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మ న్ కోడూరు శ్రీకాంత్, ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు ఆధ్వర్యంలో నిర్వహించే 11 జంట ల వధూవరులకు సామూ %శ్రీ%హిక వివాహ కార్యక్రమంలో పాల్గొ నాలని గురువారం పోలీసుస్టేషన్ లో ఎస్ఐ మల్లికార్జున రెడ్డిని చైర్మన్ కోడూరు శ్రీకాంత్, ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానపత్రిక అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ సేవ కులు సీసి కెమెరా శంకర, డప్పు నరేష్,స ర్వేయర్ గంగులప్ప, రాధాకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



## బిజెపి అధిష్టానం కదిరి మైనార్టీలకు కేటాయిస్తే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తా..

**– మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్**



కదిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ అధిష్టానం రాను న్న ఎన్నికల్లో కదిరి అసెంబ్లీ టికెట్ మైనా ర్టీలకు కేటాయిస్తే తాను పోటీ చేయడానికి ఉన్న ట్లు మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ కదిరి నియో జక వర్గంలో భారతీయ జనతా పార్టీ సర్వే నిర్వహించడం జరిగిం దని, 500 సంవత్సరా ల ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న రామ్ లాల్ ఆలయం నిర్మించడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొ న్నారు. దీనితో కదిరి నియోజకవర్గంలో 25 శాతం ఓట్ల బ్యాంకు పెరిగిందన్నారు. నియోజకవర్గంలో 2.25 మొత్తం ఓట్లు ఉంటే, అందులో మైనా ర్టీలు ఓట్లు 60 వేల వరకు ఉన్నట్లు తెలి పారు. వైఎస్ఆ ర్సిపి అధికారంలోకి రాకము నుపు ముస్లిం మైనార్టీ లకు అబద్ధపు హామీ లు ఇచ్చి ఈ ఒక్క హామీని నిర్వచ లేదని ముస్లింలను మోసగిం చిందని, ప్రస్తుతం వైఎస్ఆర్సిపి పార్టీని ముస్లిం సోదరులు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాల నలో దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టారని పేర్కొ న్నారు. ప్రధానిమోడీ అభి వృద్ధి పాలన చూసి నియోజకవ ర్గంలో 90 వేల ఓట్ల వరకు బిజెపి కి పడే అవకాశం ఉంద ని తెలిపారు. కదిరి నియోజకవర్గంలో ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. మైనార్టీ కోటాలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పార్టీ అవ కాశం కల్పించాలని పార్టీ అధిష్టానానికి బయోడేటాను అంద జేసినట్లు తెలిపారు. తనను ఎంపిక చేస్తే కదిరిలో ముస్లిం మైనార్టీలు సభ్ ఖా సాత్.. సబ్ కా వికాస్ పేరుతో గెలుస్తామని, కాషాయ జెండా ఎగరవేస్తామన్నారు.

## దీప స్తంభాలపై శాసనాలు గుర్తింపు

**– చరిత్రకారుడు మైనాస్వామి వెల్లడి**



కదిరి, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలోని శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి సన్నిధి లో గల దీప స్తంభాలపై శాసనాలను గుర్తిం చినట్టు చరిత్రకా రుడు మైనాస్వామి గురు వారం తెలిపారు. మహా మండపం ముందు ధ్వజస్తంభం పక్కన గల దీప స్థంభంపై తెలుగు శాసనం కలదు. ఆ దీప స్తంభా న్ని మొదటి బుక్కరాయల కుమారుడు రెండో హరిహరరాయలు సామాన్య శకం1388 లో ఏర్పాటు చేసినట్టు శాసనంలో పేర్కొ న్నారు. శాలివాహన శకవర్షం 1310 విభవ నామ సంవత్సరం, శ్రావణ శుద్ధ దశమి నాడు గుడిలో దీప స్తంభాన్ని నిలబెట్టారు. శాసనాన్ని తెలుగులో రాసినట్టు మైనాస్వామి వివరించారు. కాగా గుడి రాజగోపురం ముందున్న పెద్ద దీప స్తంభాన్ని సామాన్య శకం 1469 లో ఏర్పా టు చేసినట్టు స్తంభం పైనున్న కన్నడ శాసనం చెబుతున్నట్టు చరి త్రకారుడు పేర్కొ న్నారు. శాలివాహన శకవర్షం 1391 విరోధి సంవత్సరం ఆషాడ శుద్ధ దశమి నాడు%శా% నాటి విజయనగర ప్రభువు రెండో విరూ పాక్ష రాయల ఆదేశం మేరకు స్థానిక ప్రతి నిధులు దీప స్తంభాన్ని నిలబెట్టారు. దక్షిణ భారత శాసనాల సంపుటి 9 రెండో భాగం, 16 లో కదిరి దీపస్తంభాల శాసనాల వివరాలు నమోదు కాలేదు.

## పుట్టపర్తిలో బిజెపి కార్యాలయం ప్రారంభం..

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బిజెపి కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ గురువారం పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం కాగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలన్నారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 21 నుంచి జరిగే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో, బూత్ స్థాయిలో ప్రజలకు వివరించేలా కార్యచరణ నిర్మించుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పొత్తు ఉన్నా లేకున్నా బిజెపి నాయకులు సంసిద్ధంతో పనిచేయాలని, పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా కార్యకర్తలు ఆచరించాలన్నారు. వర్చువల్ విధానంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంటు జిల్లా పార్టీ కార్యాలయాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, సుమతి సురతాని, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సుదర్శన్, మేకల శీన, అమరేంద్ర, జిల్లా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, రాష్ట్ర గీత కార్మికుల సెల్ కన్వీనర్ తలమర్ల హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో ఏపీకి మొండిచేయి

## – ఇంతియాజ్ సిపిఎం జిల్లా కార్యదర్శి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఏపీకి అన్ని విధాల మొండి చెయ్యి చూపారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడు తూ, కేంద్ర నిధులు కేటాయించడంలో రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేశారని ప్రత్యేక హెూదా గాని విభజన హామీలు గాని ప్రస్తావించలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టి న ఈ బడ్జెట్ పూర్తి నిరాశ మిగిల్చిందన్నారు. విశాఖలో ఓడరేవు అభివృద్ధి కోసం, పోలవరం ప్రాజెక్టుకు ఇస్తామన్న 32 వేల కోట్లు ఆ ప్రస్తావనే లేదన్నారు. ఉపాధి కల్పనకు తగిన నిధులు కేటాయించలేదని అదేవిధంగా విద్యకు అవసరమైన నిధులు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పుట్టపర్తిలో సత్యసాయి విమానాశ్రయాన్ని విస్తరించి విడిభాగాల పరిశ్రమ ఏర్పాటు చేస్తామని గతంలో హామీ ఇచ్చారన్నారు. అయితే బడ్జెట్లో దాని ఊసే లేదన్నారు. ఆంధ్రకు ఇంత అన్యాయం జరిగిన కూడా వైసిపి ప్రభుత్వం దీనిపై స్పందించలేదని తెలిపారు. రాష్ట్రం విడిపోయి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో పూర్తి పక్షపాత వైఖరి ప్రదర్శించింది అన్నారు. ఏపీకి రావాల్సిన నిధులపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# టిడిపి జనసేన కూటమిని అధికారంలోకి తీసుకువద్దాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జనసేన టిడిపి నాయకులు సమష్టిగా పని చేసి వచ్చే ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకువద్దామ ని అనంత పురం అర్బన్ నియోజక వర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని పలు డివిజన్ ల నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను తీసుకెళ్లడంతో పాటు జనసేన – టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అన్ని విధాలుగా జనసేన అండగా ఉంటుందని భరోసా కల్పించాలన్నారు. అన్నివేళలా తాను అందుబాటులో ఉంటానని 2024 సార్వత్రి ఎన్నికల్లో జనసేన టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వరుణ్ ఉద్బోధించారు. కార్యక్రమం లో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షులు ఏవి.చలపతి, నాయకులు రహీం భాష, ఆకుల అశోక్, తిమ్మప్ప, రాము, నాగరాజు, చంద్ర, బోయ చంద్రశేఖర్, వీరమహిళలు లలిత, అరుణ, అంజలి, వర్షిత, సాదిక్, సెక్ష, హరి, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అనంతపురం లోక్ సభ ఎన్నికల నూతన కార్యాలయం ప్రారంభం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో రాజీవ్ కాలనీ హెూండా షోరూం ఎదురుగా అనంతపురం లోక్ సభ ఎన్నికల నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, చిరంజీవి రెడ్డి , అంకాల్ రెడ్డి , లలిత్ కుమార్ , కిరణ్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు బిజెపి అన్నివిధాలుగా సంసిద్ధంగా ఉన్నామని, రాబోయో ఎన్నికల్లో పోటీ చేసేకి ఆసక్తి కలిగిన వారి జాబితా సేకరించడం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ నుంచి పది నుంచి 15 మంది దాకా పోటీ చేసే అభ్యర్థులు పేర్లు గత 15 రోజుల కింద జిల్లా పర్యటన కు వచ్చిన త్రిసభ కమిటీకి ద్వారా రాష్ట్ర పార్టీకి వారి పేర్లు అందజేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ పోటీ చేయడానికి 10 మంది దాకా పేర్లు వచ్చాయని, 20 మందితో పార్లమెంటుకి 15 మందితో ప్రతి అసెంబ్లీకి ఎన్నికల కార్యనిర్వహణ కమిటీ కూడా వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 1932 బూతులు కమిటీలు పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రత్నమయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, కోణంకి శ్రీధర్ ,అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, తదితరుల పాల్గొన్నారు.



# దక్షిణ భారత సైన్సు ఫేర్లో అనంత విద్యార్థుల ప్రతిభ..




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడలో జరుగుతున్న దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు సత్తా చాటారనీ జిల్లా సైన్స్ అధికారి బాల మురళీకృష్ణ గురువారం తెలిపారు. జనవరి 28 నుంచి విశ్వేశ్వరయ్య మ్యూజియం, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తోన్న దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో దక్షిణ భారతదేశనికి చెందిన ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారనీ తెలిపారు. గురువారం ప్రకటించిన రాష్ట్రస్థాయి విజేతలలో జిల్లా కు చెందిన నాలుగు ప్రాజెక్టులలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థులు బెన్నీ, కే మహేంద్ర రెడ్డి, గైడ్ టీచర్ శామ్యూల్ ప్రతాప్ సహాయంతో తయారు చేసిన కవచ్ , రైల్వే లైట్స్ విత్ బ్లూటూత్ అన్న ప్రాజెక్ట కు గ్రూపు విభాగం లోనూ,జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు కసాపురం 9 వ తరగతి కి చెందిన ఎస్ హేమాసాగర్ తన గైడ్ టీచర్ నారాయణ సహాయంతో తయారు చేసిన జియో మెట్రి డ్రివెన్ ఈకో టాయిలెట్ ప్రాజెక్టుకు వ్యక్తిగత విభాగం లో నాల్గవ స్థానం గెలిచి జిల్లా సత్తా చాటారనీ ఆయన తెలిపారు. ప్రతిష్టాత్మక దక్షిణ భారత సైన్స్ ఫైర్ లో మన జిల్లా నుండి పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులలో రెండు ప్రాజెక్టులు విజేతలుగా నిలవడం ఆనందదాయకమని విజేతలను జిల్లా విద్యా శాఖాధికారి వి నాగరాజు విజేతలను, గైడ్ టీచర్స్ ను ను , ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఆరు రాష్ట్రాల నుండి పాల్గొన్న సుమారు 185 ప్రాజెక్టులలో రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచిన 12 ప్రాజెక్టులలో అనంతపురం జిల్లాకు నుంచి రెండు ప్రాజెక్టులు ఉండడం గర్వకారణమని జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ తెలిపారు. టీచర్స్ విభాగంలో కూడేరు మండలం కరుట్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాల చెందిన టీజర్ మహమ్మద్ రఫీ కి ప్రత్యేక బహుమతి, పుట్లూరు మండలం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి పి అనూహ్య రెడ్డి గైడ్ టీచర్ రాజేశ్వరి కు ప్రత్యేక బహుమతి పొందినట్లు సైన్స్ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

# నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన వివరాలు..

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన వివరాలు శుక్రవారం ఉదయం 9:30 మడకశిర హౌస్, 9:45 అనంతరాజు హౌస్, 10:00 గంటలకు అగళిలో ఆర్ కే కళ్యాణ మండపంలో సమావేశం 10:40 మహేంద్ర హౌస్, 10:50 స్టూడియో శ్రీనివాస్, 11:30 గంటలకు రొళ్ల శ్రీ లక్ష్మి ప్యాలస్ లో సమావేశం, 12:10 నరసే గౌడ్ హౌస్, 12:30 ఈరలక్కప్ప హౌస్, 12:40 గుడిబండ హనుమాన్ తియోటర్ ఆవరణం లో సమావేశం, 1:30 జీ బీ శివకుమార్ హౌస్, 2:30 హలకూరు కాంతారాజు హౌస్ 3:00 అమరాపురం వీర శైవ కల్యాణ మంటపంలో సమావేశం, 4:30 మడకశిర యాదవ కళ్యాణ మంటపం5:30 వైసీ గోవర్ధన్ రెడ్డి, 5:40 వై టీ ప్రభాకర్ రెడ్డి హౌస్ లో కార్యక్రమం ఉంటుందన్నారు.

# నకిలీ ఓట్లతో గెలిచేందుకు వైసిపి ప్రయత్నాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ లో నకిలీ ఓట్లతో మళ్లీ గెలిచేందుకు ఎమ్మెల్యే అనంత వెంకట్రాంరెడ్డి ప్రయత్నిస్తున్నారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. గురువారం ఆమె మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా 18వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 23వ డివిజన్ విన్సెంట్ ఫెర్రర్ కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకొని వాటిపై స్పందించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపా అవినీతి పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని కచ్చితంగా ఈ సారి జనసేన టీడీపీ ఉమ్మడి పార్టీలకు ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులను తీవ్ర నిరాశపరిచిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ.మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో కేవలం 2.66 శాతం మాత్రమే వ్యవసాయ రంగానికి కేటాయించారని, ఎన్నికల బడ్జెట్ లో అయినా రైతుల డిమాండ్లను కొండైనా ఆమోదిస్తారని ఎంతో ఎదురు చూశారని, కానీ నిరాశ మిగిల్చిందని తెలిపారు. వ్యవసాయ రుణాలు మాఫీ, పిఎం కిషన్ మొత్తం పెంపు, డాక్టర్ సమరం కమిటీ సిఫారసు మేరకు మద్దతు ధర కల్పిస్తారని, విద్యుత్ సవరణ బిల్లు రద్దు, ల్యాండ్ టైటిల్ యాక్ట్, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టు కు నిధులు, రైతులకు పెన్షన్ సౌకర్యం లాంటి సమస్యలపై ప్రస్తావన లేదన్నారు. కార్పొరేట్లకు ఉపయోగపడేలా బడ్జెట్ ఉందని ఆయన ధ్వజమెత్తారు.

# కందికుంట సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ మాజీ కౌన్సిలర్ సోదరులు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని 23వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్ కిరణ్ షౌకత్, ఆయన సోదరులు కిరణ్ హర్షద్, కిరణ్ లియాకత్, ఇర్షాద్, సమీర్, అర్బాజ్, ఒ బేదుల్లా, అల్తాఫ్ భాషా, బాబ్జాన్, జిలా న్, యాకూబ్, ఖాదర్ వలీ తదితరులు గురు వారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమ క్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ తో పా టు ఆయన సోదరుల కు కండువాలువేసి సాధరంగా కంది కుంట వెంకటప్రసాద్ ఆహ్వా నించారు. రానున్న ఎన్నికల్లో 23వ వార్డు లో అత్యధిక మెజార్టీ ఓట్లు సాధించేలా పని చేయాలని వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సూచిం చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వార్డు ఇన్చార్జ్ నీలగిరి ఇనాయత్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపా ధ్యక్షులు అహ్మద్ అలీ, కౌన్సిలర్ ఆల్ఫా ముస్త ఫా, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ఏపీటీఎఫ్ వినతి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గురువారం అనంత కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం గౌతమికి ఏపీటీఎఫ్ నాయకులు గురువారం జిల్లా కలెక్టరేట్లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘురాం రెడ్డి, గౌరవ అధ్యక్షులు డి ప్రభాకర్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ ,ఎస్ సిరాజుద్దీన్, గౌరవ సలహాదారు బి వెంకటేషులు, పూర్వ ప్రధాన కార్యదర్శి బి హనుమప్ప, ఉపాధ్యక్షులు బొమ్మయ్య, భాస్కర్, బాబా ఫక్రుద్దీన్, ఓబులేషు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలైన కాంటినెన్సీ, కార్మికుల జీతాలు, సర్వీస్ రూల్స్, విద్యుత్ బిల్లులు, బదిలీలు, ప్రమోషన్లపై ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్ ను కోరారు.





## వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పార్టీకి అండగా ఉండాలి : జడ్పీటీసీ

రొళ్ల, మేజర్ న్యూస్ : నియోజకవర్గం లోని రొళ్ల మండలం వైస్సార్సీపీ, నాయ కులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి అండగా ఉండాలని జడ్పీటీసీ అనంతరాజు పేర్కొన్నారు. గురు వారం పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు .మండలా ల వారీగా పార్టీ బలోపేతం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే తన విజయానికి కృషి చేశారని తెలిపారు. మీ అందరి సహకారంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నాలుగేళ్లలో అన్ని విధాలుగా మడకశిర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేమన్నారు. సీఎం వైఎస్ జగన్ చొరవతో మడకశిర మండలంలోని చెరువులకు కృష్ణా జలాలు నింపేయమని నియోజకవర్గంలోని అన్ని చెరువులకు కృష్ణా జలాలు నింపడానికి మీ అందరూ తనకుఅండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైస్‌మిల్ యజమానిపై పీడీ యాక్ట్ కేసు నమోదు..

## - అక్రమ వ్యాపారులపై పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైస్ మిల్ యజమాని బెల్లం రంగారెడ్డి, అతని కుమారుడు జయ చంద్రారెడ్డి లపై జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఫీడి యాక్ట్ కేసు నమోదు చేసి జైలుకు పంపారు. మండలం లోని రెడ్డిపల్లి గ్రామా నికి చెందిన రంగారెడ్డి సంవత్సరాలుగా అక్రమ బియ్యం వ్యాపారం నిర్వహిస్తూ అధికారుల తనిఖీల్లో సైతం అనేకసార్లు పట్టుబడిన వైనం జరిగింది. అత నికి సంబంధించిన వాహనాలను పట్టు బడిన బియ్యాన్ని సైతం సీజ్ చేసి, కేసు నమోదు చేసి జైలుకు వెళ్లిన తన అక్రమ సామ్రాజ్యాన్ని నిర్విరా మం కొనసాగిస్తూనే ఉన్నా డు. జిల్లా విజిలెన్స్ అధికారులు సైతం అదే రైస్ మిల్లు పలుసార్లు దాడులు నిర్వహించి అందులో ఉన్న బియ్యం, ఇతర వస్తువు లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అయినా పట్టువదలని విక్రమా ర్కుడిలా ఈ వ్యాపారాన్ని నిత్యం కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం వీటిని అన్నింటిని గమనించిన జిల్లా ఉన్నతాధికారులు ఎన్నికల రానున్న తరుణంలో అక్రమా లకు పాల్పడుతున్న వారిని లెక్కలేసి ఇటువంటి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతోంది. ప్రతినిత్యం తన వాహనా లలో కర్ణాటక ఈ బియ్యాన్ని సరఫరా చేసి వ్యాపారాలలో అందరికన్నా ముందు వరుసలో ఉన్నాడన్న నానుడి ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ బియ్యం వ్యాపారం నిర్వహించడంలో రంగారెడ్డి మంచి ప్రావీ ణ్యుడిగా అధికారుల్లో కూడా ఉండడం విశేషం. ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికా రులు అక్రమ వ్యాపా రాలు నిర్వహించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం కొసమె రుపుగా ఉంది. అక్రమ వ్యాపారస్తుల ఆట కట్టించేందుకు ఇప్పటికైనా ఉన్నతాధికా రులు చెక్ పెట్టినట్లేనా అన్న సందేహాలను వ్యక్తం చేస్తూ చర్చించుకోవడం జరుగుతుంది.